RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | సోమవారం, జూలై 27, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 90 | పేజీలు: 8 | వెల : రూ.1



## శ్రీరాంసాగర్ జలాశయంలో విషాదం..

ఈతకు వెళ్లి నలుగురు యువకులు మృతి

# యువత భవిష్యత్తే దేశ భవిష్యత్: యువశక్తికి రాజకీయాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలి

## 21 ఏళ్లకే శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి అవకాశం ఉండాలి:: సీఎం రేవంత్



హైదరాబాద్, జూలై 26 (వాయిస్ టుడే):లి దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువతే దేశానికి బలం, బలగమని పేర్కొంటూ యువశక్తిని జాతీయ నిర్మాణంలో మరింత సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని ప్రముఖ నాయకుడు నొక్కి చెప్పారు. దేశ భవిష్యత్తుకు యువతను ఎలా వినియోగించుకోవాలనే అంశంపై జాతీయ మీడియా ప్రతినిధులతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా లి”జై జవాన్ -- జై కిసాన్ -- జై యువ”లి నినాదంతో దేశం ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ప్రపంచానికి దిశానిర్దేశం చేసే శక్తి యువ భారతదేశానిదేనని, విద్య, విజ్ఞానం, సాంకేతికత, వ్యాపార రంగాల్లో భారత యువత ఇప్పటికే తమ ప్రతిభను చాటుతోందని అన్నారు. రాజకీయాల్లో యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తూ, లి21 ఏళ్ల వయస్సులోనే శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వాలని, అలాగే లిలి25 ఏళ్లకే శాసన మండలి, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కల్పించాలనిలి సూచించారు. 21 ఏళ్లకే యువత సివిల్ సర్వీసుల్లో ఎంపికై దేశ పరిపాలనలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు, అదే వయస్సులో చట్టసభల్లో ప్రజలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని ఎందుకు కల్పించకూడదని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు యువ నాయకులు నాయకత్వం వహిస్తున్నారని, వ్యాపార, సాంకేతిక, ఆవిష్కరణ రంగాల్లోనూ యువత విశేష ప్రతిభ కనబరుస్తోందని పేర్కొన్నారు. భారత యువశక్తికి సరైన అవకాశాలు కల్పిస్తే దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# డిలిమిటేషన్‌తో గ్రేటర్ హైదరాబాద్‌కు భారీ ఊతం?

### 29 నుంచి 45కు పెరగనున్న అసెంబ్లీ స్థానాలు.. తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు




హైదరాబాద్, జూలై 26 (వాయిస్ టుడే): తెలంగాణలో ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్) అమల్లోకి వస్తే రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం గణనీయంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న లి119 అసెంబ్లీ స్థానాలు సుమారు 179కు పెరిగే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు పరిసర జిల్లాలకు అత్యధిక లబ్ధి చేకూరనున్నట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. జనాభా పెరుగుదల, పట్టణీకరణ, రాజ్యాంగ నిబంధనల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే లిహైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోలి కొత్త అసెంబ్లీ స్థానాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో కలిపి ఉన్న లి29 అసెంబ్లీ స్థానాలు 45కు పైగా పెరిగే అవకాశంలి ఉందని అంచనా వేస్తున్నారు. ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాల విస్తరణతో గ్రేటర్ హైదరాబాద్‌కు భారీగా వలసలు రావడంతో లిపటాన్‌చెరు, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్‌లి వంటి నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య 6 నుంచి 7 లక్షలకు చేరుకుంది. ఇతర జిల్లాల్లోని సాధారణ నియోజకవర్గాలతో పోలిస్తే ఈ ప్రాంతాల్లో జనాభా, ఓటర్ల సంఖ్య గణనీయంగా ఎక్కువగా ఉండటంతో డిలిమిటేషన్ అవసరం ఏర్పడిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అంచనాల ప్రకారం, అతిపెద్ద నియోజకవర్గాలైన లిపటాన్‌చెరు, శేరిలింగంపల్లి, మేడ్చల్, కూకట్‌పల్లి, మహేశ్వరంలి వంటి ప్రాంతాలను రెండు లేదా మూడు కొత్త నియోజకవర్గాలుగా విభజించే అవకాశం ఉంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ అర్బన్ బెల్ట్‌లోనే లి16 నుంచి 20 వరకు కొత్త అసెంబ్లీ స్థానాలులి ఏర్పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముంది. నగర ప్రాంతాల్లో మధ్యతరగతి, ఐటీ ఉద్యోగులు, సెటిలర్లు, వలసదారుల ప్రభావం ఎక్కువగా ఉండటంతో అర్బన్ రాజకీయాల ప్రాధాన్యం మరింత పెరగనుంది. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను కొత్త పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, డిలిమిటేషన్ ప్రక్రియపై తుది నిర్ణయం ఇంకా వెలువడలేదు. నియోజకవర్గాల సంఖ్య, సరిహద్దులు, అమలు విధానం వంటి అంశాలపై అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే తుది చిత్రణ స్పష్టమవుతుంది. ప్రస్తుతానికి ఇవి జనాభా ధోరణులు, రాజకీయ విశ్లేషణల ఆధారంగా వ్యక్తమవుతున్న అంచనాలుగా పరిగణించాలి.6



# మరో సావిత్రిబాయి పూలే... సంగెం లక్ష్మీబాయి

వాయిస్ టుడే :హైదరాబాద్ : చరిత్రను నిర్మించిన మహనీయులను సమాజం రెండు రకాలుగా గుర్తుంచుకుంటుంది. కొందరిని వారు చేపట్టిన పదవుల వల్ల గుర్తుంచుకుంటుంది. మరికొందరిని వారు నిర్మించిన విలువల వల్ల చిరస్థాయిగా స్మరించుకుంటుంది. పదవులు కాలంతో ముగిసిపోతాయి. కానీ విలువలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. అలాంటి విలువల ప్రతిరూపమే సంగెం లక్ష్మీబాయి.

భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే మహారాష్ట్రకు ఎంత గొప్ప వారసత్వమో, తెలంగాణలో మహిళా విద్య, మహిళా సాధికారత, అనాథ బాలికల సంరక్షణ, సామాజిక సేవ, దేశభక్తి, ప్రజాసేవ అనే విలువలను తన జీవితంతో ఆచరించి చూపిన సంగెం లక్ష్మీబాయి కూడా అంతే గొప్ప వారసత్వం. అందుకే ఆమెను "తెలంగాణ మరో సావిత్రిబాయి పూలే" అని పిలవడం కేవలం ప్రశంస కాదు; అది చరిత్ర ఇచ్చిన సరైన గుర్తింపు.

1911 జూలై 27న నేటి రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్ ప్రాంతంలోని ప్రతాపసింగారం గ్రామంలో జన్మించిన సంగెం లక్ష్మీబాయి జీవితం ప్రారంభం నుంచే కష్టాలతో నిండిపోయింది. చిన్న వయసులోనే వివాహం, అనంతరం భర్త మృతి, తల్లిదండ్రుల మరణం..ఈ వరుస విషాదాలు ఆమెను కుంగదీయలేదు. వ్యక్తిగత దుఃఖాన్ని సామాజిక బాధ్యతగా మలచుకున్న అరుదైన వ్యక్తిత్వం ఆమెది. తన జీవితాన్ని తన కోసమే కాదు, సమాజం కోసం అంకితం చేయాలని ఆ రోజుల్లోనే నిర్ణయించుకున్నారు.

ఆ కాలాన్ని ఒకసారి గుర్తు చేసుకోవాలి. మహిళలు ఇంటి గడప దాటని రోజులు. పురుషుల్లోనే చదువుకున్నవారు చాలా తక్కువ. అలాంటి పరిస్థితుల్లో సంగెం లక్ష్మీబాయి గుంటూరులోని శారదా నికేతన్‌లో విద్యాభ్యాసం కొనసాగించారు. మద్రాసు ఆర్ట్స్ కళాశాలలో చదివారు. కార్వే మహిళా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రురాలయ్యారు. విద్యను సంపాదించడం మాత్రమే కాదు, ఆ విద్యను సమాజ మార్పుకు ఉపయోగించడం ఆమె జీవిత లక్ష్యంగా మారింది.

విద్యార్థి దశలోనే ఆమెలో దేశభక్తి మేల్కొంది. సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమంలో.. మహాత్మా గాంధీ పిలుపుతో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. శాసనోల్లంఘన ఉద్యమంలో చురుకుగా పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. స్వాతంత్ర్య సమరయోధురాలిగా ఆమె పాత్ర కేవలం సమావేశాలకే పరిమితం కాలేదు. ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఊరూరా తిరిగారు. విదేశీ వస్త్రాల బహిష్కరణ, మద్యనిషేధ ఉద్యమాలు, సత్యాగ్రహాల్లో పాల్గొని స్వేచ్ఛ కోసం తన జీవితాన్ని పణంగా పెట్టారు.



హైదరాబాద్ సంస్థాన విమోచన పోరాటంలో కూడా ఆమె పాత్ర విశేషం. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాల్లో పాల్గొని మహిళలను ఉద్యమబాట పట్టించారు. షోయబుల్లాఖాన్ హత్య అనంతరం అందరూ భయపడుతున్న సమయంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలవడం ఆమె ధైర్యసాహసాలకు నిదర్శనం. ఆచార్య వినోబాభావే భూదానోద్యమ తొలి తెలంగాణ పాదయాత్రకు సారథ్యం వహించడం ఆమె సామాజిక దృక్పథానికి మరో ఉదాహరణ.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలామంది ఉద్యమకారులు రాజకీయాల్లోకి వెళ్లారు. కానీ రాజకీయాలను అధికార సాధనంగా కాకుండా ప్రజాసేవకు వేదికగా ఉపయోగించిన వారిలో సంగెం లక్ష్మీబాయి ముందుంటారు. 1952లో బాన్సువాడ నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. అనంతరం బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గంలో విద్యాశాఖ ఉపమంత్రిగా పనిచేశారు. తరువాత మెదక్ నుంచి వరుసగా లోక్‌సభకు ఎన్నికై దాదాపు పద్నాలుగు సంవత్సరాలు పార్లమెంటులో ప్రజా సమస్యలపై తన గొంతు వినిపించారు. ఆమెకు పదవి ప్రతిష్ఠ కాదు, ఒక బాధ్యత.

విద్యాశాఖ ఉపమంత్రిగా ఉన్న సమయంలో బాలికల విద్యపై ఆమె చూపిన శ్రద్ధ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలంగాణ జిల్లాల్లో బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు, కళాశాలల ఏర్పాటుకు కృషి చేశారు. ఒక అమ్మాయి చదువుకుంటే ఒక కుటుంబం మారుతుంది, ఒక సమాజం ముందుకు సాగుతుంది అనే ఆలోచనను ఆమె తన కార్యాచరణతో నిరూపించారు. మహిళా విద్యను సంక్షేమ కార్యక్రమంగా కాదు, సామాజిక విప్లవంగా ఆమె చూశారు.

అయితే సంగెం లక్ష్మీబాయి జీవితంలో అత్యంత గొప్ప అధ్యాయం రాజకీయాలు కాదు.. ప్రజాసేవ. సంతోష్‌నగర్‌లోని తన సొంత ఇంటినే అనాథ మహిళలు, నిరాశ్రయ బాలికల కోసం ఆశ్రయంగా మార్చి ఇందిరా సేవాసదన్‌ను స్థాపించారు. అక్కడ ఆశ్రయం మాత్రమే కాదు, విద్య, ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి, గౌరవప్రదమైన జీవితం అందించారు. తరువాత అదే సేవాసదన్ మహిళల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలలుగా అభివృద్ధి చెందడం ఆమె దూరదృష్టికి నిదర్శనం. ఒక మహిళ తన సొంత ఇంటిని విద్యా ఉద్యమానికి అంకితం చేయడం భారత సామాజిక చరిత్రలో అరుదైన ఉదాహరణ.

హైదరాబాద్‌లో నేడు 'ఐఎస్ సదన్' అనే ప్రాంతం అందరికీ తెలుసు. కానీ ఆ పేరుకు వెనుక ఉన్న సంగెం లక్ష్మీబాయి సేవాగాథను మాత్రం చాలా కొద్దిమంది మాత్రమే తెలుసుకుంటున్నారు. ప్రాంతం పేరు నిలిచింది, కానీ ఆ పేరును సృష్టించిన మహనీయురాలి చరిత్ర మాత్రం మరుగునపడింది. ఇది సమాజంగా మనం ఆలోచించాల్సిన విషయం.

ఆమె జీవితం నిరాడంబరతకు నిర్వచనం. ఖద్దరు చీర, సాధారణ జీవనం, స్వార్థరహిత సేవ, పదవుల్లో ఉన్నప్పటికీ వ్యక్తిగత సంపద కూడబెట్టకుండా సమాజానికే అన్నీ అంకితం చేసిన నాయకురాలు. నేటి రాజకీయాల్లో పదవిని అవకాశంగా చూసే ధోరణి పెరిగిన సమయంలో, పదవిని సేవగా మార్చిన సంగెం లక్ష్మీబాయి జీవితం మరింత ప్రాసంగికంగా కనిపిస్తుంది.

ఇంతటి మహనీయురాలికి తెలంగాణ ఇప్పటికీ తగిన స్థాయిలో గౌరవం ఇవ్వలేదనే భావన కలుగుతుంది. అందుకే ఇప్పుడు మూడు చారిత్రక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. మొదటిగా, ఆమె సేవా కేంద్రం ఉన్న ప్రాంతానికి అనుబంధంగా మలక్‌పేట్--సంతోష్‌నగర్ ఫ్లైఓవర్‌కు 'సంగెం లక్ష్మీబాయి ఫ్లైఓవర్ 'గా నామకరణం చేయాలి. రెండవది, తెలంగాణ చరిత్రను నిర్మించిన మహనీయుల సరసన హైదరాబాద్ 'ట్యాంక్‌బండ్‌పై సంగెం లక్ష్మీబాయి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి'. మూడవది, 'పాఠశాలలు, కళాశాలల పాఠ్యాంశాల్లో ఆమె జీవిత చరిత్రను చేర్చి' ప్రతి విద్యార్థికి మహిళా సాధికారత, దేశభక్తి, సామాజిక సేవ అంటే ఏమిటో పరిచయం చేయాలి.

సంగెం లక్ష్మీబాయిని స్మరించడం అంటే ఒక స్వాతంత్ర్య సమరయోధురాలిని గుర్తుచేసుకోవడం మాత్రమే కాదు. ఒక మహిళ తన వ్యక్తిగత విషాదాన్ని సమాజ శక్తిగా ఎలా మలచగలదో తెలుసుకోవడం. విద్యను ఆయుధంగా, సేవను జీవితంగా, దేశభక్తిని ధర్మంగా, రాజకీయాలను ప్రజాసేవగా ఎలా మార్చాలో నేర్చుకోవడం.

సావిత్రిబాయి పూలే మహిళలకు చదువు అనే వెలుగు చూపితే, సంగెం లక్ష్మీబాయి ఆ వెలుగును మరో సావిత్రిబాయి పూలే... సంగెం లక్ష్మీబాయి.

సంగెం లక్ష్మీబాయి జీవితం ముగిసిపోయి ఉండవచ్చు. కానీ ఆమె వెలిగించిన విద్యాదీపం ఇంకా ఆరిపోలేదు. ఆమె నడిచిన అడుగులు ఆగిపోయి ఉండవచ్చు. కానీ ఆమె చూపిన మార్గం ఇంకా సమాజానికి దారి చూపుతోంది. ఆ మార్గాన్ని భావితరాలకు అందించడం, ఆమె సేవలను చరిత్రలో చిరస్థాయిగా నిలపడం, ఆమె కలల సమానత్వ సమాజాన్ని నిర్మించడం- అదే ఆమెకు మనం అందించగలిగే నిజమైన నివాళి.



- మేకల కృష్ణ, ప్రధాన కార్యదర్శి
తెలంగాణ జర్నలిస్టుల ఫోరం
Cell:9948556978

## విద్యాశాఖ మంత్రిగా రేవంత్ రాజీనామా చేయాల్సిందే: తెలంగాణ బీజేపీ



తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ మధ్య మాటల యుద్ధం ముదిరింది. వారం రోజుల్లోగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకా యిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి పదవి కి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు రూ.12,000 కోట్ల ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో దాదాపు 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ.. "మేం మా చిత్తశుద్ధిని నిరూపించుకున్నాం, మీరు కూడా మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి" అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం జరిగిం దంటూ ఇక్కడ ర్యాలీ తీసిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలను పట్టించు కోకపోవడం దారుణమని విమర్శించారు. మరోవైపు, బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా ఈ విష యంపై స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని అస్థిరపరిచేందుకు ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఓ వ్యక్తి యువతను రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడని ఆమె ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన నిరసనల్లో విద్యార్థుల కన్నా బయటి ప్రాంతాల వారే ఎక్కువగా పాల్గొన్నారని, విదేశాల నుంచి నిధులు పంపి అల్లర్లు సృష్టించేందుకు దేశ వ్యతిరేకులు కుట్ర పన్నారని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. నీట్ పేపర్ లీక్ అయిన వెంటనే కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని డీకే అరుణ స్పష్టం చేశారు. పరీక్షను రద్దు చేసి, తక్కువ సమయంలోనే మళ్లీ నిర్వహించి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీయే యువతను రెచ్చగొట్టి దేశ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. పార్లమెంటులో చర్చకు సిద్ధపడని రాహుల్ గాంధీ, నల్ల బట్టలు వేసుకుని వీధుల్లో నిరసనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 పేపర్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పదో తరగతి పేపర్ లీక్ అయినప్పుడు ఎవరూ ఎందుకు రాజీనామా చేయలేదని ఆమె నిలదీశారు.

## డీలిమిటేషన్‌పై భయం లేదు: కేసీ వేణుగోపాల్

నీట్ వివాదంపై నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని జవాబుదారీ చేస్తామని, ప్రతిపక్షం ఒక 'వాచ్‌డాగ్' మాదిరిగా పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ విషయంలో కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా దానిని ఎదుర్కోవడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వాన్ని పార్లమెంటులో నిలదీస్తామని, తప్పించుకోవడానికి ఎంతమాత్రం అంగీకరించబోమని వేణుగోపాల్ హెచ్చరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన పరీక్షా విధానం వల్ల ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, యువత భవిష్యత్తు నాశనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన చేస్తున్న విద్యార్థులపై దాడికి పోలీసులకు పెల్లెట్ గన్లు ఎవరు ఇచ్చారో, వారిని కొట్టడానికి ఎవరు అనుమతి ఇచ్చారో హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ లేఖ రాశారని గుర్తుచేశారు. ఈ ప్రశ్నలకు అమిత్ షా సమాధానం చెప్పకుండా పార్లమెంటులో ముందుకు వెళ్లలేరని వేణుగోపాల్ అన్నారు. నీట్ అంశంపై ప్రభుత్వం పార్లమెంటులో ఒక బిల్లు తీసుకువస్తోందని, దానిపై అనుసరించాల్సిన వ్యూహం గురించి ప్రతిపక్షాలు చర్చిస్తాయని వేణుగోపాల్ తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత నుంచి వచ్చిన ఒత్తిడి వల్లే ప్రభుత్వం స్పందించిందని ఆయన అభిప్రాయపడ్డారు. డీలిమిటేషన్ గురించి అడిగిన ప్రశ్నకు, "ఏమీ జరగదు. దానితో ఎలా వ్యవహరించాలో మాకు తెలుసు. మోదీ ప్రభుత్వం బిల్లు తీసుకురానీ, అప్పుడు మేం కూడా తగిన నిర్ణయం తీసుకుంటాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీరాంసాగర్ జలాశయంలో విషాదం.. ఈతకు వెళ్లి నలుగురు యువకులు మృతి

**నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో విషాద ఘటన**

**ముప్కాల్ వద్ద బ్యాక్‌వాటర్‌లో ఈతకు వెళ్లి నలుగురు యువకులు మృతి**

**ఐదుగురిలో ఒకరు సురక్షితంగా ఒడ్డుకు చేరిక**

**స్థానికులు మృతదేహాలను వెలికితీశారు**

**ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టిన పోలీసులు**



నిజామాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) బ్యాక్‌వాటర్‌లో ఈతకు వెళ్లిన నలుగురు యువకులు నీట మునిగి మృతి చెందారు. వీరితో పాటు వెళ్లిన మరో యువకుడు సురక్షితంగా ఒడ్డుకు చేరుకోవడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, ముప్కాల్ సమీపంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వెనుక జలాల్లోకి ఐదుగురు యువకులు ఆదివారం సాయంత్రం ఈతకు వెళ్లారు. నీటి లోతును అంచనా వేయలేకపోవడంతో నలుగురు గల్లంతయ్యారు. వారిలో ఒకరు ప్రాణాలతో బయటపడి ఒడ్డుకు చేరుకున్నారు. అతని సమాచారంతో స్థానికులు వెంటనే స్పందించి గాలింపు చేపట్టారు. కొద్దిసేపటికే నలుగురి మృతదేహాలను స్థానికులు వెలికితీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. మృతుల్లో ముగ్గురు నిజామాబాద్ పట్టణానికి చెందిన వారిగా ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విదేశీ ఉద్యోగాల పేరుతో చీటింగ్ విజయవాడ దంపతులపై హైదరాబాద్‌లో కేసు

**విదేశీ ఉద్యోగాల పేరుతో రూ.14 లక్షలు వసూలు చేసిన దంపతులు**

**బేగంపేటలో ఫ్లయింగ్ బోర్డర్ కన్సల్టెన్సీ పేరిట మోసం**

**ఇప్పటికే విజయవాడలో అరెస్ట్ అయి బెయిల్‌పై విడుదలైన జంట**

**మొత్తం 750 మంది నుంచి 12 కోట్లు వసూలు చేసినట్లు ఆరోపణలు**

**మోసం చేసిన డబ్బుతో రియల్‌ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టిన వైనం**




విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసగించిన విజయవాడకు చెందిన దంపతులపై హైదరాబాద్‌లో కేసు నమోదైంది. సౌజన్య, శ్రీనివాస్ అనే ఈ జంట బేగంపేటలో 'ఫ్లయింగ్ బోర్డర్ కన్సల్టెన్సీ' పేరుతో సంస్థను నడుపుతూ ఈ మోసాలకు పాల్పడినట్లు పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం, ఈ దంపతులు విదేశాల్లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి నుంచి రూ.4 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు వసూలు చేశారు. నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోగా, కట్టిన డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (జజూ) పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి మోసం వల్ల తెలంగాణ వ్యాప్తంగా సుమారు 2,000 మంది ప్రభావితమై ఉండొచ్చని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే జంటపై గతవారమే విజయవాడలో ఇలాంటి మోసం కేసులోనే అరెస్ట్ అయ్యారని, బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత కూడా మళ్లీ మోసాలు కొనసాగిస్తున్నారని బాధితులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సీసీఎస్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 318 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విజయవాడ సైబర్‌క్రైమ్ పోలీసుల దర్యాప్తులో ఈ దంపతుల మోసం భారీ స్థాయిలో ఉన్నట్లు తేలింది. యూకే, అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో నైపుణ్యం ఉన్న, లేని ఉద్యోగాల పేరుతో దాదాపు 750 మంది నిరుద్యోగుల నుంచి సుమారు రూ.11.46 కోట్ల నుంచి రూ.12 కోట్ల వరకు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కొంతకాలం పరారీలో ఉన్న వీరిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. వసూలు చేసిన డబ్బులో కొంత భాగాన్ని ఈ దంపతులు రియల్ ఎస్టేట్ రంగంలోకి మళ్లించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 2024-2026 మధ్య కంకిపాడులో రూ.1.42 కోట్ల విలువైన మూడు ప్లాట్లను కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా, విదేశీ నియామకాలకు అవసరమైన విదేశాంగ శాఖ లైసెన్సు కూడా ఈ కన్సల్టెన్సీకి లేదని బాధితులు ముందునుంచే ఆరోపిస్తున్నారు. ఈ మోసం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా, డబ్బును ఇంకా ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు అనే కోణంలో రెండు నగరాల పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
తెలుగు దినపత్రిక





# గోల్కొండలో జరిగిన శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాల తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జూలై 26(వాయిస్ టుడే ): గోల్కొండకు చెందిన రాఘవ, రాహుల్, వరుణ్ తేజ్, ఎల్ఎన్ఆర్ వారి ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని శ్రీ జగదాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కృపాకటాక్షాలు ఆయురారోగ్యాలతో అందరు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు..ఈ సందర్భంగా తొట్టెల ఊరేగింపు నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో నేమూరి రాములు గౌడ్ మరియు క్యాతం అశోక్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్‌లో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత

**స్థానికంగా నివాసముంటున్న ప్రతి ఓటరు ఎస్ఐఆర్‌లో వివరాలను నమోదు చేయించండి..**

**ప్రతి ఓటు పటాన్చెరు అభివృద్ధికి పునాది..**

**ఎస్ఐఆర్ ప్రక్రియలో పటాన్చెరును రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపుదాం..**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**

పటాన్ చెరు (వాయిస్ టుడే): కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేయించుకుని.. పటాన్చెరును రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడంలో భాగస్వాములు కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు, కార్మికులకు ఎస్ ఐ ఆర్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు.

ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కు ఉండడం అత్యంత అవసరమని అన్నారు. ఓటు ఉన్నప్పుడే ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో పాటు.. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. పటాన్చెరు భవిష్యత్తుకు ప్రతి ఓటు అత్యంత కీలకమని అన్నారు. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాల ప్రజలు జీవనోపాధి నిమిత్తం స్థానికంగా నివసిస్తూ.. ఓటు హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. వారందరూ విధిగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పాల్గొనాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. కులం, మతం, ప్రాంతం విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. అన్ని రాష్ట్రాల ప్రజల పండుగలను, పర్వదినాలను కలిసిమెలిసి నిర్వహిస్తూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుపుతున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఎస్ఐఆర్ అంశంపై అవగాహన కల్పించారు. ఇటీవల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన నాయికోటి రాజును ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, రామచంద్ర రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, వివిధ రాష్ట్రాల ప్రజలు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆషాఢ బోనాల సందర్భంగా ఫెన్సింగ్ ఏరియా దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి

పటాన్ చెరు (వాయిస్ టుడే): ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని భారతి నగర్ డివిజన్ ఫెన్సింగ్ ఏరియాలోని శ్రీ దుర్గామాత ఆలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించి రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఆషాఢ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తాయని ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేష్, నరేష్, జాకీర్, అనిల్, తనాజీ, బీఆర్ఎస్ మైనారిటీ సీనియర్ నాయకులు ఘౌస్ భాయ్, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుడి సేవలకు అర్ధశతాబ్ది ఘన సత్కారం

**నాచారం మహాకాళేశ్వర ఆలయంలో బృహత్ అన్నప్రసాద వితరణ**



నాచారం (వాయిస్ టుడే): నాచారంలోని శ్రీ మహాకాళి సమేత మహాకాళేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వేదాంతం నరసింహమూర్తి ఆలయంలో నిరంతరాయంగా 50 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవల అర్థశతాబ్ది మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో బృహత్ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ప్రధాన అర్చకులు శ్రీ వేదాంతం నరసింహమూర్తిని శాలువాతో ఘనంగా సత్కరించి, వారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు.

ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ, వేదాంతం నరసింహమూర్తి ఐదు దశాబ్దాలుగా ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక సేవలకు విశేష కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయన సేవలు ఇదే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రధాన అర్చకులు శ్రీ వేదాంతం నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి, పోగుల రమణారెడ్డి, గద్ద యుగేందర్, హరినాథ్ రెడ్డి, ఇంద్రాల స్వామి, నూతనగంటి రాజు, మోర నరసింహారెడ్డి, బాలరాజ్, ప్రతాప్ రెడ్డి, గుండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బొడ్డు రాయి నిర్మాణానికి 2 లక్షల 51వేల రూపాయల నగదును అందజేసిన పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్ చెరు (వాయిస్ టుడే): జెపి కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి బొడ్డు రాయి నిర్మాణానికి పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన వంతు సాయంగా 2 లక్షల 51వేల ( రెండు లక్షల యాభై ఒక్క వేల ) నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడం

పంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు బాగా కురవాలని,గ్రామాన్ని అంటువ్యాధులు, చెడు శక్తుల నుంచి కాపాడాలని గ్రామదేవతను ప్రార్థించే బొడ్రాయి ప్రతిష్ట తెలంగాణ సంస్కృతిలో ఒక ముఖ్య భాగమని తెలిపారు. ఈ దైవ కార్యక్రమానికి తన వంతు సహాయంగా 2లక్షల 51వేల రూపాయల నగదును అందజేయడం జరిగిందనీ తెలిపారు. ప్రజల క్షేమాభివృద్ధి కొరకు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖ. నరసింహ చారి పంతులు, మాజీ సర్పంచ్ జయమ్మ ,జెపి కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ భరత్,గొల్ల కృష్ణ యాదవ్,దప్పు మల్లేష్, ఆల్విన్ కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ,రవీంద్రాచారికార్ రాజు, సన్నీ యాదవ్, మెట్టు కళ్యాణ్ యాదవ్, సాయి చరణ్ యాదవ్,వడ్డే సురేందర్, జి మల్లేష్, గోపాల్, లక్ష్మణ్ యాదవ్,దశరథ్ శ్రీశైలం ముదిరాజ్, ప్రభు సింగ్, కుర్ర శ్రీను కుర్ర ప్రభాకర్, దప్పు రాజు, అర్జునయ్య విగ్నేష్ మహమ్మద్ అబ్బాస్ మియా తదితరులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్‌చెరు లయన్స్ క్లబ్ మరియు ప్రచిన్ గ్లోబల్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో దీ=హా రాష్ట్ర నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం ఎంతో అభినందనీయమైన కార్యక్రమమని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జేపీ లయన్స్ క్లబ్ పటాన్‌చెరు చైర్మన్ జైపాల్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, క్లబ్ సభ్యులు, వైద్యులు, సామాజిక సేవకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.





## గ్రేటర్ హైదరాబాద్ స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో పెరుక స్నేహిత్ విజేత

భాగ్యనగరంలోని ఇందిరా పార్క్ వేదికగా నేడు స్కేటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ ఇంటర్ స్కూల్ స్పీడ్ స్కేటింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో ఆర్మీ పబ్లిక్ స్కూల్, గోల్కొండకు చెందిన 8వ తరగతి విద్యార్థి మాస్టర్ పెరుక స్నేహిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకం (మెడల్) సాధించి విజేతగా నిలిచారు. స్నేహిత్ గతంలో కూడా పలు స్కేటింగ్ పోటీల్లో విశిష్ట ప్రతిభ కనబరిచి అనేక ప్రశంసాపత్రాలు, పతకాలు అందుకొని తన ప్రతిభను నిరూపించుకున్నారు. ప్రస్తుతం ఆయన ప్రముఖ జాతీయ రోలర్ హాకీ క్రీడాకారుడు, సీనియర్ స్కేటింగ్ కోచ్ మహమ్మద్ జునైద్ వద్ద శిక్షణ పొందుతున్నారు.



## మన్ కీ బాత్‌ను వీక్షించిన నాచారం ప్రజలు

**బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమం**

నాచారం (వాయిస్ టుడే): నాచారం ప్రాంతంలో బీజేపీ యువమోర్చా నాయకుడు ఎల్లగోని అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని సీనియర్ సిటిజన్లు, స్థానిక ప్రజలతో కలిసి లైవ్‌లో వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగంలోని వివిధ అంశాలను ఆసక్తిగా ఆలకించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లెల నర్సింగ్ రావు, మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాయి గౌడ్, వెంకటేష్ ఎం., జి. యాదగిరి గౌడ్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ సిటిజన్లు ప్రేమ్‌రాజ్, సాయిబాబా, సావిత్రి, సువర్ణతో పాటు స్థానికులు మధుసూదన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, నర్సి రెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమం అనంతరం ప్రధాని ప్రస్తావించిన అంశాలపై పాల్గొన్న వారు పరస్పరం చర్చించుకున్నారు.



## ఓటరు జాబితా సవరణను పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి

నాచారం (వాయిస్ టుడే): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శనివారం ఎమీ నగర్ డివిజన్‌లో పరిశీలించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక బీఎల్ఓలతో కలిసి ఓటరు నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను సమీక్షించారు.

ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అర్హ ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓటర్లకు దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో ఎమీ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్‌తో పాటు కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి, అశ్వత్థామ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ యాదవ్, భావన గౌడ్, రవి యాదవ్, కె. శ్రీనివాస్ రెడ్డి, అంజద్ భాయ్, వెంకట్ రెడ్డి, సత్తయ్య యాదవ్, ఖుద్దూస్ ఖాన్, జానీ భాయ్, మునీరుద్దీన్, చిలక నరేష్, బాలు, నిఖిల్ సాయి, తల్లా అశోక్, అయూబ్ భాయ్, రహీమ్ ఖాన్, సమీవుల్లా, అబిద్ షరీఫ్, అవైస్ బాబా, యూసుఫ్, కె. అశోక్, వెంకట్ యాదవ్, అబ్రార్, జూపల్లి ప్రభాకర్, మొయిజ్, కొత్త వెంకటేష్, సల్మాన్, యాసీన్, ఇమ్రాన్, రిజ్వాన్, రజియా సుల్తానా, ఎన్. రాజు, శ్రీకాంత్ గౌడ్, బలరాజ్, షహీద్, ఫసియుద్దీన్, ఖయ్యూం, బొల్లం నరేష్, గడ్డం క్రాంతి, చందు నాయక్, పూర్ణిమ, సుజాత, నందులాల్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
సోమవారం 27 జూలై 2026



## బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం.. కాంగ్రెస్ నేతల ప్రశంసలు

కుత్బుల్లాపూర్ జూలై 26(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లి డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొగునూరి కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మెగా హెల్త్ క్యాంపును పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను అభినందించారు. ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. సమాజ సేవా దృక్పథంతో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న బీకేఆర్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## సాయిబాబా నగర్ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.. 50 లక్షలతో జంక్షన్ పాయింట్ పనులకు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్ జులై 26(వాయిస్ టుడే ): సాయిబాబా నగర్ డివిజన్‌లో గత కొన్ని నెలలుగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ?50 లక్షల హెచ్‌డీఎఫ్ ( హెచ్ డి ఎఫ్ ) నిధులు మంజూరు చేయించి, డివిజన్‌లో జంక్షన్ పాయింట్ నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొలను హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, మరికొద్ది రోజుల్లో సాయిబాబా నగర్ డివిజన్‌లో మంజీరా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, మూడు రోజులకు ఒకసారి మంజీరా నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి , డివిజన్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు హరి కిరణ్ , నాగేష్ రెడ్డి , రామచందర్ , నరసింహారెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తి రెడ్డి , నందగోపాల ప్రసాద్ , కాలనీవాసులు వెంకటేశ్వరరావు , మైనార్టీ నాయకులు గఫర్ , యాసిన్ , మహిళా కమిటీ సభ్యులు మణి , శోభ , స్వాతి , సంతోషి , అర్చన , కుమారి , జ్యోతి రెడ్డి , అనిత రెడ్డి , బేబీ , కాంగ్రెస్ నాయకులు కరణ్ , రాజు చారి , సాయిబాబా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శాంతయ్య స్వామి , అంజిరెడ్డి బస్తీ అధ్యక్షులు హరి , గణపతి రావు , తిరుపతి రెడ్డి , అంజిరెడ్డి , యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు శ్యామ్ గౌడ్ , వెంకట్ , సాయి రెడ్డి , వర్మ , అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాలు అందుకున్న విక్టరీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

### అభినందించిన బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ జులై 26(వాయిస్ టుడే): పేటబషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విక్టరీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో కరాటే శిక్షణ పొందిన, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాలు అందుకున్న ఎనిమిది మంది విద్యార్థులను బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కష్టపడి సాధన చేసి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఎంతో గర్వకారణమని అన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడం ద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీసు భరత్ కుమార్ గౌడ్, నరేష్, అనంత్ ఓంకార్, రచ్చ అఖిలేశ్వర్, జతిన్, రాధాకృష్ణ, చరిత్, సెమిన్ అనే మొత్తం ఎనిమిది మంది విద్యార్థులకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాలతో పాటు గోల్డ్ మెడల్స్‌ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్వయంగా మెడలో అలంకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, బీసు వెంకటేశం గౌడ్, గ్రాండ్ మాస్టర్ కె. మహేష్, రమేష్, హరికృష్ణ, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.

## బాగ్ అంబర్ పేటలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డ్రైవ్



అంబర్ పేట, జూలై 26;( వాయిస్ టూ డే): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డ్రైవ్ కార్యక్రమం బాగ్ అంబర్ పేట మల్లికార్జున్ నగర్ లో డిసిసి వైస్ ప్రెసిడెంట్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా అంబర్పేట్ కాంగ్రెస్ ఇంచార్జ్ రోహిత్ రెడ్డి, ఖైరతాబాద్ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ మోతా రోహిత్,మహేష్ గౌడ్,లావణ్య, పద్మ,తంగవేలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చౌదరిగూడ దుర్గమ్మ మహంకాళి అమ్మవారి బోనాల వేడుకలు

### పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

నాగారం, జూలై 26:-(వాయిస్ టుడే): మల్కాజ్గిరి కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని చౌదరిగూడలో ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన దుర్గమ్మ మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం సర్ ఇంచార్జి గజ్జలకాంతం, హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మెన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పోచారం డివిజన్ అధ్యక్షుడు కర్రే రాజేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.



## బాచుపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూలై 26(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 274వ డివిజన్ బాచుపల్లి పరిధిలోనిలి ఎస్ వి ఎస్ అబర్న కాలనీలో రూ.23 లక్షల వ్యయంతో చేపట్టనున్న లిసీసీ రోడ్డు నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభోత్సవం నిర్వహించారు. కాలనీలో ఉన్న సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గత నెలలో స్థానికులు కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి, ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో (సిఎంసీ ) రూ.23 లక్షల నిధులను మంజూరు చేయించి ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కొలన్ హన్మంత్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి, తమ సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ ఇంచార్జి కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, రాజి రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులూ, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## వైభవంగా అఖండ హనుమాన్ చాలీసా పారాయణం

నాగారం, జూలై 26:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ పరిధిలో సత్యనారాయణ కాలనీలో వేంచేసియున్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం అభయాంజనేయ స్వామి దేవస్థానంలో జరిగిన అఖండ హనుమాన్ చాలీసా పారాయణం ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, కాలనీ పెద్దలు, ఇతర కాలనీల వాస్తవ్యులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు అనంతరం తీర్థప్రసాద వితరణగావించారు. ఈ పారాయణం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ధన్యవాదములు తెలిపింది.

## కుషాయిగూడలో నూతన బోరు...

### కనీస నీటి అవసరాల కొరకు స్వంత నిధులతో చేయి పంపు బోరింగ్ ఏర్పాటు చేసిన పనగట్ల చక్రపాణి గౌడ్

నాగారం, జూలై 26:-(వాయిస్ టుడే): కుషాయిగూడ ప్రాంతంలో తీవ్ర నీటి ఎద్దడి కారణంగా ప్రజలు కనీస అవసరాలకు కూడా నీరు లేక గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిన విషయమే . ఈ సమస్యపై పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి వినతిపత్రాలు ఇచ్చినా పరిష్కారం లభించకపోవడంతో, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సామాజిక కార్యకర్త పనగట్ల చక్రపాణి గౌడ్ తన స్వంత నిధులతో చేతి పంపు బోరింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పనగట్ల చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ ప్రజలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను, అలాగే ఎవరైనా మరణించిన సమయంలో కూడా నీటి కోసం పడుతున్న అవస్థలను నేను దగ్గర నుండి చూసానాని అందుకే సామాజిక బాధ్యతగా తొలి ఏకాదశి సందర్భంగా ఈ చేతి పంపు బోరింగ్‌ను ప్రజలకు కనీస అవసరాల కోసం వారికి అందుబాటులోకి తీసుకరావడం జరిగింది అని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేను అలాగే కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని, ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీ పడకుండా నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాగుల వాసుదేవ ముదిరాజ్, చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య, సల్ల వెంకటేష్, పండాల గణేష్ గౌడ్, నాలచెరువుల జనార్దన్, పిట్ల రాజు ముదిరాజ్, అంజన్న, జి కృష్ణ కుమార్, అనిల్ యాదవ్, లడ్డు, నిరుడు బాబు, క్యాత దినేష్, నేమూరి సాయి గౌడ్, లవణం శ్రీనివాస్, స్థానిక పెద్దలు యాదగిరి, బాలరాజు, శివకుమార్, హనుమంత్ , వెంకటేష్, బాలకృష్ణ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని మెడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతి

నాగారం, జూలై 26:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ గంద్ర కమలాకర్ పటేల్ ఆదివారం మెద్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తో ఫోన్‌లో మాట్లాడి, నాగారం డివిజన్--5లోని పలు ప్రజా సమస్యలు, ముఖ్యంగా నాగారం--దమ్మాయిగూడ ప్రధాన రహదారి దుస్థితి గురించి వివరించడం జరిగిందని తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే స్పందించి, సోమవారం సంబంధిత కమిషనర్‌తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.



## నాగారం గోధుమకుంట నిర్మాణ పనులు ప్రారంభం

నాగారం, జూలై 26:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ గోధుమకుంటకు అనుబంధమైన టీపీఎస్ కృష్ణా నగర్‌లో ?80 లక్షల వ్యయంతో డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. నాగారం డివిజన్ పరిధిలోని గోధుమకుంటలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి, కౌకుట్ల జీవన్ రెడ్డి, మంచాల ప్రవీణ్, టీపీఎస్ కృష్ణా నగర్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కార్తిక్ పాల్గొని పనులను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డ్రైనేజీ మరియు రోడ్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.




## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ శాశ్వతంగా తొలగించాలి

### మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు, వివిధ పార్టీల నాయకులు

నాగారం, జూలై 26:-(వాయిస్ టుడే): జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ శాశ్వతంగా ఎత్తివేతపై అవగాహన సదస్సును జవహర్ నగర్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, జవహర్ నగర్ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ వల్ల తీవ్రమైన కాలుష్యం, దుర్వాసన, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా డంపింగ్ యార్డ్‌ను శాశ్వతంగా ఎత్తివేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ అవగాహన సదస్సులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, జవహర్ నగర్ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టైక్వాండో జిల్లా ఛాంపియన్షిప్ ఎంపిక పోటీలు



నాగారం, జూలై 26:-(వాయిస్ టుడే): డిస్ట్రిక్ట్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ మేడ్చల్--మల్కాజిగిరి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ సెలెక్షన్--2026'' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం డివిజన్ కాంగ్రెస్ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పరిగె రామ్ రెడ్డి, ప్రవీణ్ రాజ్, అసోసియేషన్ సభ్యులు శివ కుమార్, సంతోష్, రాజ్ కుమార్ లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. క్రమశిక్షణ, అంకితభావం మరియు నిరంతర సాధనతో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించిన డిస్ట్రిక్ట్ తైక్వాండో అసోసియేషన్ నిర్వాహకులను అభినందిస్తూ, క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# నాచారంలో 'మన్ కీ బాత్'

## కార్యక్రమం నిర్వహించిన బీజేపీ నాయకులు



సికింద్రాబాద్,జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ లో బీజేపీ నాయకులు ఆదివారం సామూహికంగా వీక్షించారు. హెచ్ఎంటీ నగర్‌లో బీజేపీ సీనియర్ నాయకుడు ఎనుముల మహేష్ కుమార్ ఆధ్వర్యంలో, నాచారం డివిజన్ అధ్యక్షుడు కొమ్ముగుల నవీన్ కుమార్ అధ్యక్షతన మాజీ జిల్లా కౌన్సిలర్ సభ్యుడు బెక్కరి రవీందర్ రెడ్డి నివాసంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మేడ్చల్ జిల్లా బీజేపీ ఓబీసీ కార్యవర్గంలో ఇటీవల నియమితులైన పథకాల రామయ్య, శంకర్, శ్రీనివాస్ గౌడ్‌లను ముఖ్య అతిథులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోదీ ప్రజలకు అందించే సందేశాలను ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో ప్రతి నెలా సామూహికంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.



# మహిళలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి

## హైదరాబాద్ తైక్వాండో అసోసియేషన్

సికింద్రాబాద్, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళలు తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడటంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని హైదరాబాద్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు బి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి మీర్ వహాజ్ అలీఖాన్ లు అన్నారు. ఈమెరకు ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని కెనరా బ్యాంక్ జీహెచ్ఎంసీ ప్లేగ్రౌండ్‌లో మాస్టర్ బి. కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 50 మంది విద్యార్థులకు కలర్ బెల్ట్‌లు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తైక్వాండో నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ఆకట్టుకున్నారు. సర్టి ఫికెట్లు, బెల్ట్‌లు పొందిన విద్యార్థులను అభినందించిన బి. కృష్ణ మాట్లాడుతూ, మహిళలు తైక్వాండో వం టి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందితే ప్రమాదకర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగు తుందని అన్నారు. శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం కూడా అలవడుతాయని తెలిపారు.



# ప్రతిష్ఠాత్మక "ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డు"తో డా. జి. హరిచరణ్‌కు ఘన సత్కారం

హైదరాబాద్, జూలై 26:( వాయిస్ టూ డే): అపోలో హాస్పిటల్, సికింద్రాబాద్ మరియు సీజన్స్ హాస్పిటల్స్, అంబర్‌పేట్‌లో సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ & లిపిడాలజిస్ట్గా సేవలందిస్తున్న డా. జి. హరిచరణ్ (ఎం.డి. ఇంటర్నల్ మెడిసిన్, ఫెలోషిప్ ఇన్ ఏఐ & డిజిటల్ హెల్త్, అమెరికా, గ్లాస్గో, యూకే) గారికి వైద్య రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక "ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డు" ప్రదానం చేయబడింది. ఈ అవార్డును రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ 2026 జూలై 26న హైదరాబాద్‌లోని నారాయణగూడ, కేశవ మెమోరియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్‌లో జరిగిన ఘన కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ డాక్టర్స్ సెల్, తెలంగాణ రాష్ట్రం నిర్వహించింది. ఈ వేడుకకు ప్రముఖ వైద్యులు, ఆరోగ్య నిపుణులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు విశిష్ట అతిథులు హాజరయ్యారు.

డా. హరిచరణ్ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, మధుమేహ నియంత్రణలో విశేష కృషి, నివారణ వైద్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ఉచిత వైద్య శిబిరాల ద్వారా సమాజ సేవ చేయడం, ప్రజారోగ్య పరిరక్షణకు అంకితభావంతో పనిచేయడం వంటి అంశాలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతలను వైద్య రంగంలో వినియోగించేందుకు ఆయన చేస్తున్న కృషి కూడా విశేష ప్రశంసలను అందుకుంది. ఈ సందర్భంగా డా. హరిచరణ్ గారు మాట్లాడుతూ, ఈ గౌరవాన్ని తన రోగులకు, గురువులకు, సహచర వైద్యులకు మరియు కుటుంబ సభ్యులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డు భవిష్యత్తులో మరింత నిబద్ధతతో, మానవతా దృక్పథంతో సమాజానికి సేవ చేయడానికి తనకు మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డు వైద్య రంగంలో విశిష్ట సేవలు, ఉన్నత నైతిక విలువలు, సమాజ ఆరోగ్యాభివృద్ధికి చేసిన అసాధారణ కృషిని గుర్తించి ప్రదానం చేసే అత్యంత గౌరవనీయమైన పురస్కారంగా భావించబడుతుంది.



# డ్రైనేజీ పనులు మంజూరు చేసినందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- సైనిక్‌పురి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసం లో చర్లపల్లి డివిజన్ పరిధిలోని వి ఆర్ కాలనీ లో డ్రైనేజీ పనులు మంజూరు చేసినందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి శాలువాతో సన్మానించి, కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న ఎమ్మెల్యే ని స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం ధరంశ్ ఫౌండేషన్ అవగాహన సదస్సు



సికింద్రాబాద్: జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): హిందూ సమాజ ధర్మ రక్షణ,మహిళ భద్రత అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ధరంశ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఓమేంద్ర రత్ను స్పష్టం చేశారు. సికింద్రాబాద్ అగర్వాల్ సమాజ్ లో జరిగిన కార్యక్రమానికి ధరంశ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఓమేంద్ర రత్ను,స్వరాజ్య వ్యవస్థాపకుడు-సేవా న్యాయ ఉత్థాన్ ఫౌండేషన్ డైరెక్టర్ స్వాతి గోయెల్ శర్మ హాజరై సమాజ హితం కోసం సందేశాని అందించారు. సనాతన ధర్మ పరిరక్షణతో పాటు హిందూ సమాజాన్ని ఐక్యత వైపు నడిపించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టులో ఇటీవల వయోపరిమితి తగ్గింపు పై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై స్పందించిన వక్తలు తీవ్రంగా తప్పుపట్టారు. 18 సంవత్సరాల వయసు ఉన్న వారికి సమాజంలో మంచి, చెడు అంశాలపై అవగాహన తక్కువ ఉంటుందని అలాంటిది 16 ఏళ్లకే కుదించాలని ఈ డిమాండ్ సరైన కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక సేవ దృక్పథంతో ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. 18 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వయోపరిమితి పెంచాల్సి ఉండగా, 16 సంవత్సరాలకే అన్ని హక్కులు కల్పిస్తే పిల్లలలో విద్యార్థులలో సరైన పరిపక్వత రాదన్నారు. ఫోక్సు చట్టాలు, బాల్యవివాహాలు మళ్లీ పెరిగే ఆస్కారం ఉంటుందని ఇలాంటి వాటి విషయంలో సుప్రీంకోర్టు సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోధరంశ్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్నప్రాశన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) ఆలేటి రమేష్ కుమార్ గారి యశ్వ అన్నప్రాశన మహోత్సవం శ క్రవారం కుషాయిగూడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిన్నారి యశ్వకు అన్నప్రాశన సందర్భంగా ఆశీర్వదించి, ఆమె ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఎదిగి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# "సర్" ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి

## కాంగ్రెస్ శ్రేణులకు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ కురుమ నగర ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు.నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి,దుర్గం నవీన్ యాదవ్ ,గోవింద్ కుమార్ స్వామి ,సందీప్,పి రామచందర్,గోవిందు ,టి మల్లేష్,మధు , అక్కు రవి , టి శ్రీనివాస్ రెడ్డి ,టి విజయ సింగ్ , సత్యనారాయణ చారి ,రాజ్ కుమార్ , రాజయ్య గౌడ్ , గోవింద్ కొమరయ్య మంగ శీను , పి మహేందర్ , కుమార్ ,పూల చందు , విమల్ బాలు యాదవ్ ,రమేష్ యాదవ్ ,కే బీరయ్య ,సతీష్ కుమార్, బి ఎల్ ఓ 337 ,338,దుర్గం రేణుక . ఎల్ అరుణ మరియు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కమల డెవలపర్స్ ప్రతినిధిపై చర్యలు తీసుకోవాలి

## ఆల్ ఇండియా ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పి.వి. రమణ డిమాండ్

## గిరిజన పారిశ్రామికవేత్త భూమి కబ్జా యత్నం

## జాతీయ గిరిజన కమిషన్‌కు ఫిర్యాదు...



సికింద్రాబాద్, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ముంబైకి చెందిన గిరిజన పారిశ్రామికవేత్త, న్యాయవాది గౌతమ్ నిశాంత్‌కు చెందిన 3 ఎకరాల భూమిని డెవలప్‌మెంట్ పేరుతో కాజేసేందుకు కమల డెవలపర్స్ ప్రతినిధి కాంతిలాల్ గవాయ్ యత్నిస్తున్నారని ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పి.వి. రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బాధితుడు పారిశ్రామికవేత్త న్యాయవాది గౌతమ్ నిశాంత్ తో కలిసి ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు ఎకరాల భూమి డెవలప్ మెంట్ కోసం ఒప్పందం చేసుకొని గత 20 సంవత్సరాలు గడిచిన అభివృద్ధి చేయడం లేదన్నారు. ఇది ప్రశ్నించిన యజమాని గౌతమ్ నిశాంత్ పై దాడికి యత్నిస్తూ, కులం పేరుతో దూషిస్తూ మాఫియాతో చంపిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ముంబై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఈ ఘటనపై జాతీయ గిరిజన కమిషన్( ఎన్సిఎస్టీ) సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని గిరిజన పారిశ్రామికవేత్తల అణిచివేతను సహించబోమని, విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. బాధితుడికి న్యాయం జరగకపోతే దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని గిరిజన సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలోగిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్,బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సతీష్, నర్సింహులు, అంజనేయులు తదితరులు ఉన్నారు.



# భవానందపురం పాండురంగ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట (వాయిస్ టుడే) : సిద్ధిపేట జిల్లా గజ్వేల్ డివిజన్ మర్కుక్ మండలం భవానందపురం గ్రామంలోని పాండురంగ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించిన 95వ ఆషాఢి ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ఆశ్రమంలోని పాండురంగ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పుష్కలమైన వర్షాలు కురిసి రైతులు సమృద్ధిగా పంటలు పండించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు శ్రీ బీర్ల అయిలయ్య , వారి కుటుంబ సభ్యులకు ఆలయ సంప్రదాయం స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలతో సత్కరించారు. ఆశ్రమంలోని ఆధ్యాత్మిక వాతావరణం, భక్తుల విశేష పాల్గొనడం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తదుపరి ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక మహాప్రసాద భోజనాన్ని బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలిసి స్వీకరించారు. భక్తులతో ఆప్యాయంగా మమేకమై ఉత్సవాల విశిష్టతను తెలుసుకుని ఆశ్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు, ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామంతాపూర్‌లో ఉచిత యాంటీ రేబిస్ టీకాల శిబిరం

## 50కిపైగా కుక్కలు, పిల్లులకు టీకాలు





సికింద్రాబాద్, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): నగరాన్ని రేబిస్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సిటిజన్స్ ఫర్ యానిమల్స్ సంస్థ, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రామంతాపూర్‌లో ఉచిత యాంటీ రేబిస్ టీకా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 50కుపైగా పెంపుడు, వీధి కుక్కలు, పిల్లులకు రేబిస్ నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి పీపుల్ ఫర్ యానిమల్స్, హ్యూమేన్ వరల్డ్ ఫర్ యానిమల్స్, మధురోహా పెట్ కేర్, పెట్‌వైజర్, మిషన్ రేబిస్ ఇండియా, డబ్ల్యూవీఎస్ ఇండియా సంస్థలు సహకరించాయి. జులై నుంచి సెప్టెంబర్ వరకు హైదరాబాద్ నగరంలో 3,000 కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పెంపుడు జంతువుల యజమానుల్లో బాధ్యత పెంపొందించడం, వీధి కుక్కలకు రేబిస్ నుంచి రక్షణ కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. రేబిస్ నిర్మూలనకు వీధి కుక్కలకు టీకాలు వేయడం అత్యంత ప్రభావవంతమైన మార్గమని, దీనివల్ల జంతువులతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటిజన్స్ ఫర్ యానిమల్స్ వ్యవస్థాపకుడు పృథ్వీ పన్నీరు, రెస్క్యూ లీడ్ షాలిని చంద్రశేఖర్, పీపుల్ ఫర్ యానిమల్స్ కోఆర్డినేటర్ శివ నారాయణ, హ్యూమేన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ ప్రతినిధులు మిషి అగర్వాల్, పన్నీరు తేజ, మధురోహా పెట్ కేర్‌కు చెందిన డాక్టర్ అనంత్ నాగ్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ వెటర్నరీ అధికారి డాక్టర్ శ్రీనివాస్‌తో పాటు పలు జంతు సంక్షేమ సంస్థల ప్రతినిధులు, పశువైద్య నిపుణులు, వాలంటీర్లు పాల్గొన్నారు. మల్కాజిగిరి జోన్‌లో వీధి కుక్కలను సంరక్షించే వారు ఉచిత యాంటీ రేబిస్ టీకాల కోసం సిటిజన్స్ ఫర్ యానిమల్స్‌ను 90100 59917 నంబర్‌లో సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..

హైదరాబాద్
సోమవారం 27 జూలై 2026



## యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలి

**ఉస్మానియా యూనివర్సిటీ సీఐ మహేష్ కుమార్**

**డ్రగ్స్ రహిత సమాజం కోసం ఓయు పోలీసుల వినూత్న ప్రయత్నం**

సికింద్రాబాద్, జూలై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): యువతే దేశ భవిష్యత్తుకు పునాదని, యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలని ఉస్మానియా యూనివర్సిటీ సీఐ మహేష్ కుమార్ సూచించారు. ఈ మేరకు యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, డ్రగ్స్ మరియు ఇతర వ్యసనాలకు దూరంగా ఉంచడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గోదారి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ సీఐ మహేష్ కుమార్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యువతలో ప్రతిభను వెలికితీసి, వారిని క్రీడారంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు పోలీస్ శాఖ తరపున ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు నో చెప్పండి... క్రీడలకు యెస్ చెప్పండి అనే సందేశాన్ని ప్రతి యువకుడు ఆచరించాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించగా, విజేతలు మరియు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు జై చంద్ర, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్గిల్ వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పించిన మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ

సికింద్రాబాద్, జులై 26 (వాయిస్ టుడే ప్రతినిధి): అత్యంత క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు, ఎత్తైన పర్వత శిఖరాలు, ప్రాణాలను సైతం లెక్కచేయని ధైర్యసాహసాలతో మన వీర జవాన్లు పోరాడి సాధించిన విజయం భారత సైనిక చరిత్రలో చిరస్మరణీయమని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రాంనగర్లోని తన నివాసంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత మాత కోసం తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ సమగ్రత,సార్వభౌమాధికారాన్ని కాపాడటంలో భారత సైన్యం చూపిన పరాక్రమం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. 1999లో పాకిస్తాన్ చొరబాటుదారులు కార్గిల్ ప్రాంతంలోని భారత భూభాగంలో అక్రమంగా చొరబడి ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేసినప్పుడు, అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి దృఢ సంకల్పంతో భారత సైన్యం ముఖ్యంగా భారత వాయుసేన "ఆపరేషన్ విజయ్"ను విజయవంతంగా నిర్వహించి, శత్రువులను తరిమికొట్టి, తిరిగి భారత త్రివర్ణ పతాకాన్ని కార్గిల్ శిఖరాలపై రెపరెపలాడించిందని ఆయన గుర్తు చేశారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్న సైనికులకు, వారి కుటుంబాలకు దేశ ప్రజలందరూ అండగా నిలవాలని దత్తాత్రేయ పిలుపునిచ్చారు. వారి త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, ప్రతి భారతీయుడు వారికి రుణపడి ఉంటాడని అన్నారు. దేశ భద్రత కేవలం సైన్యానికే పరిమితం కాదని, సమాజం కూడా అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. కులం, మతం, భాష, ప్రాంతం అనే భేదాలకు అతీతంగా "భారతదేశం నా మాతృభూమి -- దాని రక్షణ నా బాధ్యత" అనే భావన ప్రతి భారతీయుడిలో బలపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాశం సాయి కృష్ణ యాదవ్, ఆర్ శేషసాయి, వంశీ కృష్ణ, సి మోహన్, కౌడిన్య ప్రసాద్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శ కళా నిలయం

యాదగిరిగుట్ట (వాయిస్ టుడే) : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి నృత్య నీరాజనం- రాజసింహ అవార్డ్స్--2026 ప్రధానోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి నృత్య నీరాజనం -- రాజసింహ అవార్డ్స్--2026 ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బీర్ల ఫౌండేషన్ ఛైర్ పర్సన్ బీర్ల అనిత ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు శ్రీలక్ష్మీ నరసింహస్వామికి అంకితంగా సాంప్రదాయ, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు.

అనంతరం విద్యార్థులకు నృత్య విద్యను బోధిస్తూ కళా సంస్కృతిని పరిరక్షించడంలో విశేష కృషి చేస్తున్న నృత్య గురువులను చిన్నం. వెంకటలక్ష్మి. డి ఆర్. రైకల. శ్రీనివాస్. డి ఆర్. మెరుగాన్. తమాడ. కామేశ్వరరావు. డి ఆర్. సయ్యద్. షాహనాజ్. వడ్ల మైన. హరికృష్ణ. బీర్ల అయిలయ్య ఘనంగా సన్మానించి రాజసింహ అవార్డులు--2026 ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో కళాకారులు, నృత్య గురువుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. కళలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, యువత కళల పట్ల ఆసక్తి పెంపొందించుకుని వాటిని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.

## రేషన్ డీలర్ అసోసియేషన్ నేత మంత్రి రవీంద్ర కుమార్ మృతి పట్ల సంతాపం



హైదరాబాద్, జూలై 26: రేషన్ డీలర్ అసోసియేషన్ నగర నాయకులు, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మంత్రి రవీంద్ర కుమార్ ( 65) ఆదివారం తిలక్ నగర్ లో గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య కుమార్తె ఉంది. రవీంద్ర కుమార్ మృతి పట్ల మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ తో పాటు పలువురు ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి జనసేన అండ

**-- ఈ-శ్రమ్, లేబర్ కార్డు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**




కూకట్ పల్లి : జులై 26(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ హనుమాన్ చౌక్ వద్ద జనసేన పార్టీ నాయకులు సుదర్శన్, రాము ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన లేబర్ కార్డ్, ఈ-శ్రమ్ భీమా కార్డ్ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం జనసేన పార్టీకి అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీతో పాటు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-శ్రమ్ భీమా పథకం ద్వారా కార్మికులు, వారి కుటుంబాలకు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక రక్షణ లభిస్తుందని అన్నారు. గత రెండు వారాలుగా ఏ.వి.బి. పురంలో ఈ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, త్వరలోనే కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన కార్మికుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లేబర్ కార్డు, ఈ-శ్రమ్ భీమా కార్డును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్. నాగేందర్, కొల్లా శంకర్, వేముల మహేష్, బోగాది వెంకటేశ్వరరావు, పండుగ సూర్య, బడే విశ్వేశ్వర్ రావు, చిట్టిబాబు, అలాగే మూసాపేట్ జనసేన నాయకులు పి. దుర్గారావు, ఎస్. కుమార్, బాలకృష్ణ, పూర్ణచందర్ రెడ్డి, భీమ్ రావు, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.



## "ఓటు హక్కే ప్రజాస్వామ్యానికి బలం

**-- మూసాపేట్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృత అవగాహన కార్యక్రమం"**

**-- నియోజకవర్గ "ఏ" బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి**

కూకట్ పల్లి : జులై 26(వాయిస్ టుడే): మూసాపేట్ డివిజన్‌లోని అపార్ట్మెంట్ అసోసియేషన్లు, జేపీ నగర్ కాలనీ సభ్యులు, స్థానిక ప్రజలను కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి అత్యంత విలువైన హక్కు అని, రేపు కాలనీలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై ప్రశ్నించాలంటే ముందుగా ఓటు హక్కు ఉండాలని నాయకులు పేర్కొన్నారు. ప్రతి అపార్ట్మెంట్, ప్రతి కుటుంబంలోని అర్హులైన ఓటర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వాములు కావాలని కోరారు. పెద్దలు, యువత, మహిళలు అందరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

"ఓటు మన హక్కు... ఓటు మన బాధ్యత" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ "ఏ" బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు తూము సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భరత్ నగర్ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రకాశ్, సోషల్ మీడియా సంతోష్ కుమార్, నరేష్, సత్యనారాయణ మూర్తి, బుచ్చిబాబు, బాబు (రాజు) తదితరులు పాల్గొన్నారు.



## కైతలపూర్ పెద్దమ్మ తల్లి (ఎల్లమ్మ తల్లి) కళ్యాణ మహోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న బండి రమేష్

కూకట్ పల్లి : జులై 26(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైతలపూర్ పెద్దమ్మ తల్లి (ఎల్లమ్మ తల్లి) దేవాలయంలో ఘనంగా నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో సంతోష్ ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. రాష్ట్రంలో శాంతి, సామరస్యం నెలకొని ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు.

అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ, ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి భావం, సాంస్కృతిక విలువలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి వేణు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కైతలపూర్ డివిజన్ అధ్యక్షులు శంకర్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్, అరవింద్, అశోక్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, శ్రావణ్, కామినేని, వాసు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవో 317 బాధితులకు జిల్లా జోన్లను కేటాయించాలి

**జీవో 317 భాధిత జేఏసీ అధ్యక్షులు విజయ్ కుమార్**




నాచారం (వాయిస్ టుడే): జీవో నంబర్ 317 భాధితులందరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు బాధితులకు న్యాయం చేయాలని బాధిత జేఏసీ అధ్యక్షులు విజయ్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆదివారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జీవో 317 బాధ్యత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ నిపుణుల సూచన కై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా పీసీసీ హోదాలో 317 భాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం న్యాయం చేసిన స్పౌస్ మెడికల్ వారికీ మాత్రమే న్యాయం చేశారని తెలిపారు. జీవో 317 వల్ల చెల్లా చెదురైనా ఉద్యోగులకు అందరికీ న్యాయం చేశామని గద్వాల సభలో సీఎం ప్రకటిచడం శోచనీయమన్నారు. అధికారులు తప్పుడు సమాచారం ఇవ్వడంతో జీవో 317 భాధితులందరికి న్యాయం జరిగినట్లు ముఖ్య మంత్రి భావిస్తున్నాడని, ఒక్కసారి జీవో 317 విషయం పైన దృష్టి సారిస్తే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. తాత్కాలిక ఉపశమనం పేరుతో తీసుకువచ్చిన జీవో నెంబర్ 190 ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.

317 భాధితులందరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు న్యాయం జరగకపోతే అన్ని సంఘాలను కలుపుకొని ధర్నా చౌక్ వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. అంతేకాకుండా ఛలో గాంధీభవన్, ముఖ్యమంత్రి నివాసం వద్ద మెరుపు ధర్నా చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కన్వీనర్ బాల ప్రసాద్, మహిళా నాయకురాలు వినోద, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ స్మశానవాటికలో షెడ్డుల ప్రారంభం

హైదరాబాద్, జూలై 26: హిందూ స్మశాన వాటికలో ప్రజల సౌకర్యార్థం రూ. 1.50 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు షెడ్డులను ఆదివారం స్మశానవాటిక ట్రస్ట్ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ ప్రారంభించారు. స్మశాన వాటికలో ప్రజలకు మరిన్ని మెరుగైన వసతులు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. స్మశాన వాటిక అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిధులు కేటాయించినట్లయితే ప్రజలకు మరిన్ని మెరుగైన వసతులు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. స్మశాన వాటిక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ అండ్ హెల్త్ క్లినిక్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ, బ్యూటీషిన్, బోటిక్, మెహింది తదితర కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి ఇన్స్యూరెన్స్ కల్పించే విషయంపై ట్రస్ట్ కమిటీలో చర్చించి త్వరలోనే ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులందరూ మంచిగా పనిచేసి స్మశాన వాటికకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రాజ్ కుమార్ విగ్, పి.విజయ్ కుమార్, కె.రమేష్ యాదవ్, బి.కృష్ణాగౌడ్, విద్యాసాగర్, కె.సాయి గిరీధర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా పరిష్కారం కాదు.. పరీక్షల వ్యవస్థనే ప్రక్షాళన చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం**

హైదరాబాద్, జూలై 26:: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినంత మాత్రాన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల నిర్వహణలో తలెత్తిన సంక్షోభానికి పరిష్కారం దొరికినట్లు కాదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం అన్నారు. 'రాజీనామా అనేది వైఫల్యానికి రాజకీయ, నైతిక బాధ్యత వహించడమే తపప.. వ్యవస్థలోని లోపాలకు చికిత్స కాదని, మంత్ర మారవచ్చు.. కానీ వ్యవస్థ మారకపోతే మరో పేపర్ లీక్ జరగదనే భరోసా ఎవరు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఆదివారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ... వ్యక్తులు కాదు.. వ్యవస్థ మారాలని, ఒక మంత్రి రాజీనామా చేయడం, అధికారులను బదిలీ చేయడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని అన్నారు. ప్రశ్నపత్రం తయారీ నుంచి పరీక్ష నిర్వహణ, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలో పారదర్శకత, భద్రత, జవాబుదారీతనం ఉండేలా సమగ్ర సంస్కరణలు చేపట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు డా. కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం




హైదరాబాద్, జూలై 26: ఆగస్టు 2, 2026న బెంగళూరులో నిర్వహించనున్న 15వ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్లో పాల్గొననున్న జివిఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు అవిజ్ఞ వెంకట్ రెడ్డి మరియు అన్విత్ పటేల్లకు ప్రముఖ సామాజిక సేవకులు డాక్టర్ కృష్ణారెడ్డి ఆర్థిక సహాయాన్ని (స్పాన్సర్‌షిప్) అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్న గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి తెలంగాణకు, అకాడమీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించిన డాక్టర్ కృష్ణారెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహం క్రీడాకారుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ బ్లాక్ బెల్ట్‌లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని, జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ విజయవంతంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యం... ప్రజాసేవే ధ్యేయం: డా. గడల శ్రీనివాసరావు

మధిర, జులై 26 (వాయిస్ టుడే): జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు డా. గడల శ్రీనివాసరావు అన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం మధిర నియోజకవర్గ నాయకులు శ్రీ తాళ్లూరి డేవిడ్ ఆధ్వర్యంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. గడల శ్రీనివాసరావు పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయి కమిటీల నిర్మాణం, కార్యకర్తల బాధ్యతలు, రాబోయే రాజకీయ కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి కార్యకర్తే పార్టీకి బలం... ప్రతి గ్రామమే జనసేనకు పునాది" అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని, జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లేలా అంకితభావంతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



సమావేశంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాటాల అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలోని పలువురు నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని పార్టీ అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.

## పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.. అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్.. (ప్రథమ పౌరురాలు) పాల్గొన్నా..ఆమె పేరు లేకపోవడం బాధాకరం..**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి.. పిఏ...పిఆర్ఓలు ఉన్నారా లేరా....?**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని కోర్టు సమీపంలో కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు మరియు ఆర్‌బీ నగర్ వద్ద చేపడుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, సురక్షితమైన నడక మార్గాలు అందుబాటులోకి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం భువనగిరి పాత బస్టాండ్ మార్కెట్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొసమెరుపు ఎమ్మెల్యే కు పిఏ..పిఆర్ఓలు ఉన్నారా లేరా....?**

భువనగిరి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రథమ పౌరులు.. ఎమ్మెల్యే ప్రోగ్రాం లో మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నప్పటికిని... ఫోటోలో ఉన్నప్పటికిని ఆమె పేరును కార్యక్రమంలో పొందుపరచక పోవడంతో పలు విమర్శలకు తావిస్తున్నాయి...ఫ్రోటో కాల్ ప్రకారం కచ్చితంగా మున్సిపల్ చైర్మన్ ప్రథమ పౌరురాలు.. పేరు పెట్టకపోవడం శోచనీయం. ఇకనైనా ఎమ్మెల్యే ఆలోచన చేసి తాను చేసే అభివృద్ధి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ లకు ప్రథమ పౌరురాలుగా బాధ్యత కల్పించాల్సిన అవసరం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై ఉన్నదని పలు మేధావి వర్గాలు అంటున్న మాటలివి.



## సామూహిక బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ఎమ్మెల్యే గారు.. మీ పక్కనే ప్రథమ పౌరురాలు తంగళ్ళపల్లి శ్రీవాణి ... అయినా కార్యక్రమంలో ఆమె పేరును పొందుపరచకపోవడం బాధాకరం..**

**మహిళలపై ఇంత చిన్న చూపా.... అంటున్న మహిళలు....?**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా భువనగిరి పట్టణంలో కుమ్మరి కులస్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సామూహిక బోనాల మహోత్సవంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే గారు...మీ పక్కనే ప్రథమ పౌరురాలు తంగళ్ళపల్లి శ్రీవాణి ఉన్నప్పటికీ.. అయినా కార్యక్రమంలో ఆమె పేరు లేకపోవడం బాధాకరం...? ఆదివారం జరిగిన ఎమ్మెల్యే రెండు ప్రోగ్రాంలలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి పాల్గొన్నప్పటికిని ఆమె పేరును కార్యక్రమంలో పొందుపరచకపోవడం.. ఓ వర్గానికి బాధాకరమని పలువురు మేధావులు అంటున్న మాటలివి... ఎమ్మెల్యే గారికి తెలిసే చేస్తున్నారా లేక తెలువక చేస్తున్నారా అని అంశం పట్టణములో పలువురులో చర్చనీయాంశమైంది. ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నర్సింహా ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత, సాంస్కృతిక విలువలను మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, కుమ్మరి సంఘం ప్రతినిధులు, మహిళలు, భక్తులు.. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నారగుట్టపై మైనింగ్ క్రషర్ మిల్లు ఏర్పాటును రద్దు చేయాలి

**:- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

**28 మైనింగ్ క్రషర్ మిల్లు ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటాం... కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. ఉప్పల్ వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి మండల పరిధిలోని తోక్కాపురం , గౌస్ నగర్, ఎర్రంబల్లి, నమాత్ పల్లి గ్రామల మద్యన ఉన్న నారగుట్టపై స్టోన్ క్రషర్ మిల్లును ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వవద్దని వెంటనే మిల్లు ఏర్పాటును రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈనెల 28న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ జిల్లా కలెక్టర్ రద్దు చేయాలని లేకపోతే అన్ని వర్గాల ప్రజలను సమీకరించి అడ్డుకుంటామని ఒక ప్రకటన ద్వారా వారు హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో అధికారిక మరియు



అనధికారిక లెక్కల ప్రకారం సుమారు 40 కి పైగా స్టోన్ క్రషర్ మిల్లులు మరియు క్వారీలు వివిధ మండలాల్లో ముఖ్యంగా భువనగిరి, భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్, తుర్కపల్లి, బీబీనగర్ వంటి ప్రాంతాలలో విస్తరించి ఉన్నాయని తెలిపారు. స్టోన్ క్రషర్ మిల్లుల వల్ల స్థానిక ప్రజలు, పర్యావరణ కాలుష్యము ఎదుర్కొంటున్నారని తెలిపారు. తీవ్రమైన వాయు దుమ్ము కణాలు రాళ్లను క్రష్ చేసేటప్పుడు మరియు లారీల ద్వారా రవాణా చేసేటప్పుడు విపరీతమైన మైక్రో ధూళి గాల్లోకి లేస్తుందపని, క్రషర్ల చుట్టుపక్కల ప్రాంతాలు ఎప్పుడూ దుమ్ము ధూళితో నిండిపోయి, సరిగ్గా దారి కనిపించని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల శ్వాసకోశ వ్యాధులు మరియు నిరంతరం దుమ్మును పీల్చడం వల్ల స్థానిక ప్రజలు, చిన్నపిల్లలు మరియు వృద్ధులు అస్తమా, బ్రాంకైటిస్ వంటి ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాతి ధూళి వల్ల ఊపిరితిత్తులకు వచ్చే ప్రాణాంతకమైన 'సిలికోసిస్' వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారని కళ్లమంటలు, చర్మ అలర్జీలు వస్తాయని తేలిపారు. భారీ యంత్రాల శబ్దాల వలన క్రషర్ మిల్లుల్లో వాడే భారీ గ్రైండింగ్ మిషన్లు, బ్రేకర్ల వల్ల రాత్రింబగళ్లు విపరీతమైన శబ్ద కాలుష్యం ఏర్పడుతుందని, స్థానికుల్లో నిద్రలేమి, వినికిడి లోపం మరియు మానసిక ఒత్తిడి పెరుగుతాయని తెలిపారు. వ్యవసాయం కూడా దెబ్బతింటుందిని, పంట దిగుబడి తగ్గుతుందని , భూగర్భ జలాలు తగ్గుతాయని, సహజసిద్ధమైన కొండలు , గుట్టలు కూడా మాయమవ్వడం వల్ల స్థానిక జీవవైవిధ్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తంచేశారు. భారీ లోడుతో కూడిన టిప్పర్లు , లారీలు నిరంతరం తిరగడం వల్ల గ్రామీణ రోడ్లు పూర్తిగా ధ్వంసమైపోతాయని, వేగంగా వెళ్లే లారీలు, వాటి నుంచి రోడ్డుపై పడే రాళ్ల ముక్కలు, లేచే దుమ్ము వల్ల ద్విచక్ర వాహనదారులకు, ప్రజలకు తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. ఇలాంటి ప్రమాదకరమైన స్టోన్ క్రషర్ నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని నర్సింహా పిలుపునిచ్చారు.

## రాజీనామా పరిష్కారం కాదు.. పరీక్షల వ్యవస్థనే ప్రక్షాళన చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం**



హైదరాబాద్, జూలై 26:: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినంత మాత్రాన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల నిర్వహణలో తలెత్తిన సంక్షోభానికి పరిష్కారం దొరికినట్లు కాదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం అన్నారు. 'రాజీనామా అనేది వైఫల్యానికి రాజకీయ, నైతిక బాధ్యత వహించడమే తపప.. వ్యవస్థలోని లోపాలకు చికిత్స కాదని, మంత్ర మారవచ్చు.. కానీ వ్యవస్థ మారకపోతే మరో పేపర్ లీక్ జరగదనే భరోసా ఎవరు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఆదివారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ... వ్యక్తులు కాదు.. వ్యవస్థ మారాలని, ఒక మంత్రి రాజీనామా చేయడం, అధికారులను బదిలీ చేయడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని అన్నారు. ప్రశ్నపత్రం తయారీ నుంచి పరీక్ష నిర్వహణ, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలో పారదర్శకత, భద్రత, జవాబుదారీతనం ఉండేలా సమగ్ర సంస్కరణలు చేపట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు కావాల్సింది రాజీనామాలు కాదని, నిష్పక్షపాతంగా పరీక్ష జరుగుతుందనే భరోసా డబ్బు, పలుకుబడి, మాఫియా కంటే ప్రతిభకే విలువ ఉంటుందనే నమ్మకం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.



## రాజపేట మండలంలో బీటీ రోడ్డు ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):-యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పాముకుంట,కాశగూడెం, మల్లగూడెం గ్రామాలను అనుసంధానించే బీటీ రహదారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నాణ్యమైన రహదారుల నిర్మాణం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించడంతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలందరికీ ప్రయాణ సౌలభ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



## డాక్టర్ వడ్లకొండ దీక్షిత భౌతికకాయానికి నివాళు లర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మైలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వడ్లకొండ ఆనంద్ కుమార్తె, డాక్టర్ వడ్లకొండ దీక్షిత అకాల మరణం చెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రగాఢ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వడ్లకొండ దీక్షిత భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని, దివంగత డాక్టర్ వడ్లకొండ దీక్షిత ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రార్థించారు.

## ఘనంగా చాగంటి ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం

కరీంనగర్,జూలై 26(వాయిస్ టుడే): నగరంలో వైశ్య భవన్‌లో శ్రీ వరసిద్ధి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక వేడుకకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు,ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును కరీంనగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్ సాదరంగా ఆహ్వానించారు.ఆయనను భక్తిశ్రద్ధలతో ఘనంగా పూలమాలలు వేసి,శాలువాతో సత్కరించారు.సనాతన ధర్మ విశిష్టతను,మానవతా విలువలను తనదైన శైలిలో చాటిచెప్తున్న చాగంటి వారి సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,ఆధ్యాత్మిక ప్రియులు, శ్రీ వరసిద్ధి వినాయక సేవా సమితి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవచనాలను తిలకించారు.



VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..

హైదరాబాద్
సోమవారం 27 జూలై 2026

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**12 మంది అరెస్ట్ -- రూ.26 వేల నగదు, 11 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్న ఎస్సై జగదీశ్వర్**



చిగురుమామిడి, జూలై 25 (వాయిస్ ఆఫ్ ప్రజలు): మండల పరిధిలోని రేకొండ గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై చిగురుమామిడి పోలీసులు శనివారం అర్ధరాత్రి మెరుపు దాడి నిర్వహించి 12 మంది జూదరులను అరెస్ట్ చేశారు. నమ్మదగిన సమాచారంతో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎస్సై జగదీశ్వర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రత్యేక దాడి విజయవంతమైంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పేకాట ఆడుతున్న వారిని రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి జూదానికి వినియోగిస్తున్న రూ.26,000 నగదుతో పాటు 11 స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై జగదీశ్వర్ వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్వర్ మాట్లాడుతూ, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పేకాట, జూదం, మద్యం అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందన్నారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఒత్తిళ్లు, పలుకుబడులు పనిచేయవని, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సకాలంలో సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ప్రజల సహకారంతో మండలంలో శాంతి భద్రతలను మరింత పటిష్ఠంగా అమలు చేయడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్సై పేర్కొన్నారు. రేకొండ గ్రామంలో జరిగిన ఈ మెరుపు దాడి స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, పోలీసుల చర్యల పట్ల పేకాటరాయుళ్ళ గుండెల్లో గుబులు పుట్టిస్తోంది.



## ఘనంగా పోచమ్మ,మైసమ్మ, పెద్దమ్మ బోనాలు

కరీంనగర్,జూలై 26(వాయిస్ టుడే):ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదర్శనగర్ మైసమ్మ బోనాలకార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్,అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య,ఓం మల్లయ్య భూమి రెడ్డి,గందె లక్ష్మీనారాయణ, జగ్గారెడ్డి,జల్లి సత్యనారాయణ, మనోహర్,విట్టల్ రెడ్డి,ఇప్పినేని శ్రీనివాస్,కోటి రమణ,గోపి,శ్రీను, శ్రీధర్,వంశీ పాల్గొన్నారు.




## షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన 'కేక్స్ అండ్ బేక్స్ బేకరీ

కరీంనగర్,జూలై 26(వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేతి రవివర్మకు చెందిన 'కేక్స్ అండ్ బేక్స్' బేకరీలో గత అర్ధరాత్రి ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో బేకరీ పూర్తిగా కాలి బూడిదైంది.ఈ ప్రమాద వార్త తెలుసుకున్న మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నేరుగా సంఘటన స్థలానికి చేరుకుని బేకరీని పరిశీలించారు.ప్రమాదం జరిగిన తీరు,ఆస్తినష్టం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఘటన వివరాలను ఆరా తీశారు.ఈ కష్టకాలంలో అధైర్యపడవద్దని బేకరీ నిర్వాహకులకు ఆయన భరోసా కల్పించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్,బేకరీ నిర్వాహకులు నేతి రవివర్మ, లోకేందర్ వంశీకృష్ణ రవి పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కరీంనగర్, జూలై 26(వాయిస్ టుడే):11వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి పండుగ స్వప్న నాగరాజు దంపతుల ఆధ్వర్యంలో డాక్టర్ ఎలగందల శ్రీనివాస్, వాసుదేవ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో కట్టరాంపూర్‌లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో ప్రముఖ జనరల్ లాప్రోస్కోపిక్,లేజర్ సర్జన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ రోగులను పరీక్షించి బ్లడ్ షుగర్, రక్తపోటు, థైరాయిడ్ సమస్యలు,పైల్స్, ఫిషర్,ఫిస్టులా,హెర్నియా, హైడ్రోసీల్,వెరికోజ్ వెయిన్స్, దయాబెటిక్ ఫుట్,బ్రెస్ట్ లంప్స్‌తో పాటు ఇతర శస్త్రచికిత్సలకు సంబంధించిన సమస్యలపై ఉచిత వైద్య సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో కోలకాని నరసయ్య, మహేందర్, శేఖర్, శ్రీనివాస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



# దిష్టి కుంభం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, జూలై 26 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో ఆషాఢ మాసం సందర్భం గా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన దిష్టి కుంభం కార్యక్రమం లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, దిష్టి కుంభం కార్యక్రమం కేవలం ఆచారం మాత్రమే కాదని, సమాజమంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలనే సంకల్పానికి ప్రతీక అని అన్నారు. రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుకునే గొప్ప సంప్రదాయమే ఈ కార్యక్రమమని పేర్కొన్నారు.సుమారు 55 సంవత్సరాల క్రితం వెంకమ్మ అనే మహిళ ప్రారంభించిన దిష్టి కుంభం కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం నిరంతరాయంగా కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు. సమాజ శ్రేయస్సు కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా నిర్వర్తించడం ప్రశంసనీయమని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వాటిలో సుమారు 45 శాతం పూర్తయ్యాయని చెప్పారు. రహదారి విస్తరణ, హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం వంటి పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారు.ఆలయ అభివృద్ధికి అదనంగా అవసరమైన రూ.99.40 కోట్ల నిధులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ నిధుల తో ఆలయ ప్రాంగణాన్ని విస్తరించి, భవిష్యత్తు తరాలకు అనుగుణంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, అధికారులకు విప్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రాంత ప్రజలందరికీ ఎలాంటి అపశకునాలు, కీడు జరగకుండా, దిష్టి తొలగి సర్వత్రా శుభం కలగాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



## కళ్యాణ కట్టల్లో భక్తుల నుంచి నగదు వసూళ్ల కు పాల్పడితే కఠిన చర్యలు; దేవస్థానం ఈవో హెచ్చరిక

వేములవాడ, జూలై 26 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లోని కళ్యాణ కట్టల్లో భక్తుల నుంచి నగదు వసూళ్ల కు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడం పై దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి స్పందించారు. గత రెండు మూడు రోజులు గా కళ్యాణ కట్టల్లో విధులు నిర్వ హిస్తున్న నాయి బ్రాహ్మణులు భక్తుల వద్ద నుంచి నగదు అడుగుతున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు ప్రచారం లోకి రావడం వల్ల దేవస్థానం ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని పేర్కొన్నారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయ కుండా నేరుగా దేవస్థానం కార్యాలయం లో లిఖిత పూర్వకం గా ఫిర్యాదు చేస్తే తగిన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ కట్టల్లో విధులు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులను ఈవో తన కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. భక్తుల పట్ల మర్యాద గా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు డిమాండ్ చేయరాదని స్పష్టం చేశారు. ఇటువంటి ఘటనలు మరోసారి పునరావృతమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ అసిస్టెంట్ ఈవోలు జయకుమారి, నాగుల మహేష్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, రాజేందర్, ఆలయ ఉద్యోగులు మరియు నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.



## 350 కోట్లు బకాయి పెట్టిన బిఆర్ఎస్, చెల్లించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు**

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 26 (వాయిస్ టుడే): సిరిసిల్ల పట్టణం లో బుతు స్థాయి నుండే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని 17, 18, 19 వార్డు లో కార్యకర్తల సమావేశం లో సిరిసిల్ల సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ, పట్టణ కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణం లో కాంగ్రెస్ పార్టీనీ బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని, మనం అందరం కలిసి కట్టు గా పని చేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాష్ట్రం లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చేట్టు గా పనిచేయాలని సూచించారు, పేదలకు ఎన్నో పథకాలను వర్తింపజేసేలా మన కాంగ్రెస్ పార్టీ పథకాలను అందింప చేస్తుందని తెలిపారు, కేంద్రం లో బిజెపి ప్రభుత్వం దిగి మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రాహుల్ గాంధీని ప్రధాని కావాలి అనే నినాదం తో ముందు కెళ్లాలని తెలిపారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కేటీఆర్ బతుకమ్మ చీరలు 350 కోట్లు పద్మశాలీలకు బకాయి పెట్టి పోతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 350 కోట్లు బకాయిలు చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదీ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు బొద్దుల శ్రీనివాస్,లింగంపల్లి గంగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆలువల చందు, కాంగ్రెస్ నాయకులు అల్లం సాయి ,భూమేష్ ,రమేష్ ,మార్గం లక్ష్మణ్ ,రాపల్లి కళ్యాణ్ ,కోడెం నాగభూషణం, నరసయ్య ,గంగాధర్, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని వీక్షించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, జూలై 26(వాయిస్ టుడే): నగరంలోని 23వ డివిజన్ సీతారాంపూర్ సూర్యనగర్ కాలనీలో 61వ బూత్ అధ్యక్షుడు కాల్వల జితేందర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశ ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ, దేశాభివృద్ధి,సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ,యువత పాత్ర,స్వచ్ఛ భారత్,ఆత్మనిర్భర్ భారత్ వంటి అనేక అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించి అందులోని సందేశాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ అధ్యక్షుడు పాదం శివరాజ్,బూత్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,చొల్లేటి యుగేందర్ రెడ్డి,కొత్త సతీష్ రెడ్డి, రాజిరెడ్డి,మోహన్,వెలిచాల రవీంద్ర,ద్యావ సత్యనారాయణ, గోపాల్ చారి,సంతోష్ కుమార్, హర్షవర్ధన్,దాడి పవన్,డివిజన్ వాసులు పాల్గొన్నారు.



## డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**మేయర్ కొలగాని శ్రీనివాస్**

కరీంనగర్,జూలై 26(వాయిస్ టుడే): నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే నగర పాలక సంస్థ లక్ష్యమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.నగరపాలక సంస్థ 2వ డివిజన్ చంద్రపూరి కాలనీ తిలక్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ హోదాలో మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.అనంతరం 21వ డివిజన్ శ్రీరాంనగర్ కాలనీ లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేసి,పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ప్రాధాన్య క్రమంలో కల్పిస్తూ నగరాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై.సునీల్ రావు,21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం 26 వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్,మున్సిపల్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ సునీల్ రావును సన్మానించిన వెలుమ సంఘం నేతలు

కరీంనగర్,జూలై 26(వాయిస్ టుడే): పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగిన పద్మనాయక వెలమ సంఘం సర్వసభ్య సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును ఘనంగా సత్కరించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైనందుకు పద్మనాయక వెలమ సంఘం అధ్యక్షుడు హనుమంతరావు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులంతా కలిసి యాదగిరి సునీల్ రావును శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పద్మనాయక వెలమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా సేవలో సునీల్ రావు ముమ్ముందు మరెన్నో ఉన్నత విజయాలు సాధించి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలకు నిరంతరం సేవ చేస్తూనే,వెలమ సామాజిక వర్గ అభివృద్ధి కోసం మరియు వారి సంక్షేమం కోసం కూడా ఆయన ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ ఛైర్మెన్ జువ్వాడి నర్సింగరావు,కరీంనగర్ డెయిరీ ఛైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు, కరీంనగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నమనేని సుధాకర్ రావు, ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వెలమ సంఘ సర్పంచులు మరియు కార్పోరేటర్స్,కరీంనగర్ జిల్లా పద్మనాయక వెలమ సంఘం సభ్యులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# కన్నుల పండువగా పోచమ్మ తల్లి బోనాల వేడుకలు

## పాల్గొన్న మాజీ మంత్రి గంగుల కమలాకర్, మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి





కరీంనగర్, జూలై 26 (వాయిస్ టుడే): కరీంనగర్ నగరంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. నగరంలోని చింతకుంట, కిసాన్ నగర్, శివాజీ నగర్, పసుల నారాయణ కాలనీ ప్రాంతాల్లో భక్తులు అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవానికి కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు స్వయంగా అమ్మవారి బోనం ఎత్తుకొని ఆలయం వరకు తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు కళకళలాడాలని ఆకాంక్షించారు. బోనాల వేడుకల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహిళలు సంప్రదాయ బోనాలతో ఊరేగింపులో పాల్గొనగా, డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, సాంప్రదాయ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తి పారవశ్యంతో సాగిన ఈ వేడుకల్లో మున్నూరుకాపు సంఘం నాయకులు, వివిధ డివిజన్ల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా అవొపా మెరిట్ అవార్డ్స్-2026 కార్యక్రమం

### ప్రతిభ గల విద్యార్థులకు అవార్డులు ప్రదానం

జమ్మికుంట జులై 26 (వాయిస్ టుడే) : జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య అవొపా జమ్మికుంట ఆధ్వర్యంలో "అవొపా మెరిట్ అవార్డ్స్ 2026" కార్యక్రమం ఆదివారం ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు, పెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మరియు ఇతర పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులను అవొపా సంఘం గుర్తించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలతో సత్కరించింది. వేదికపై సంఘ ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొని అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అవొపా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అవొపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆవోప అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరబోయిన రమేష్, సామానారాయణ, పివి రామకృష్ణ, జిల్లా బాధ్యులు ఐత సుధాకర్, మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు లెంకళ్లపల్లి శరత్ కుమార్,జమ్మికుంట అవొపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నగేష్, మంచాల రాంబాబు,జోన్ ట్రెజరర్ బచ్చు రమేష్, సంఘ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 28న పిడిఎస్‌యు జిల్లా విద్యా,వైజ్ఞానిక తరగతులు



తొర్రూరు, జులై 26 వాయిస్ టుడే : ఈనెల 28న మహబూబాబాద్ పట్టణంలోని టిపిటిఎఫ్ భవణంలో పిడియస్యూ జిల్లా విద్యా వైజ్ఞానిక తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ రాజకీయ తరగతులు జయప్రదం చేయాలని పిడియస్యూ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి బానోత్ కౌశిక్ పిలుపు నిచ్చారు. ఆదివారం తొర్రూర్ లో జిల్లా తరగతుల కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడు నేడు దేశంలో విద్యార్థుల మెదళ్ళకు మత భావాలను జొపించి కుల,మత బేధాలుగా విభజించి పాలిస్తున్న తరుణం లో విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అవసరమని ఆయన అన్నారు. విద్యార్థులలో ప్రశ్నించే తత్వం, క్రమశిక్షణ, సామాజిక దృక్పథం, హక్కుల సాధనకై పోరాడే చైతన్యం, పెంపొందించెందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. పి డి యస్ యూ ఆధ్వర్యంలో జరగబోయే క్లాసులో ప్రారంభ ఉపన్యాసపలుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి కొత్తపల్లి రవి, నిర్మాణం,పని విధానం పిడియస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పిడియస్యూ చరిత్ర ను పిడియస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారావు బోధిస్తారని, ముగింపు ఉపన్యాసం పి డి యస్ యూ రాష్ట్ర కార్యదర్శి స్ అనిల్ ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పిడియస్యూ నాయకులు అంజి, గణేష్ ,చరణ్, సిద్దు,దేవేందర్, మధు, మహేష్, వెంకన్న, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హనుమకొండ జిల్లా, జూలై 26(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఢిల్లీలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శు క్లా ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక6 సంక్షేమం, దళితుల అభ్యున్నతి మరియు ప్రజా సమస్యలకు సంబంధించిన పలు అంశాలపై సంక్షిప్తంగా చర్చించారు. రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలియజేశారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన గవర్నర్ కు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ భేటీ మర్యాదపూర్వక జరిగినట్లు ఆయన తెలిపారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో ఉత్సాహంగా ఉల్లాసంగా ముగిసిన సీబీఎస్సీ క్లస్టర్ 7 ఖో-ఖో పోటీలు






కరీంనగర్,జూలై 26(వాయిస్ టుడే): క్రీడలు విద్యార్థుల యొక్క జీవితాన్ని చాలా ప్రభావితం చేస్తుందని మరియు వారి యొక్క విజయాలను సైతం నిర్ణయిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న సీబీఎస్ఈ క్లస్టర్ 7 ఖో-ఖో పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతులు ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు చాలా ఉపయోగపడతాయని అదే విధంగా ఉపాధి అవకాశాలు సైతం మెరుగుపడతాయని వారు గుర్తు చేశారు.క్రీడల యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ప్రోత్సాహం అందించడమే కాకుండా ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరుగుతుందని చెప్పారు.గత మూడు రోజులుగా కొనసాగుతున్న సీబీఎస్ఈ క్లస్టర్ 7 ఖో-ఖో పోటీలకు ఆతిథ్యం ఇవ్వడాన్ని సంతోషం వ్యక్తం చేశారు.ఎటువంటి లోటు లేకుండా విద్యార్థులందరికీ వసతులు కల్పించడం జరిగిందని మరియు విద్యార్థులు సైతం వారి యొక్క సహకారాన్ని అందించారని చెప్పారు.టోర్నమెంట్ను జయప్రదం చేసినటువంటి రెఫరీలకు, మేనేజర్లకు,ఎంపైర్లకు, కోచ్ లకు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్ మరియు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వి.సూర్య ప్రకాష్,తెలంగాణ రాష్ట్ర ఖో-ఖో అసోసియేషన్ రెఫరీస్ బోర్డ్ కన్వీనర్ ఎం.భరత్ కుమార్, సీబీఎస్ఈ పరిశీలకులు,కే. నరేష్, భారతీయ మహిళా జట్టు కోచ్, వివిధ జట్ల కోచ్ లు, మేనేజర్లు, వివిధ పాఠశాలల పిఈటీలు, ప్రిన్సిపాల్స్,మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



## డ్రగ్స్, మద్యం భాదితులకు వరం 'స్పార్క్'

### డి-అడిక్షన్ చికిత్సలో సత్ఫలితాలను ఇస్తున్న శాస్త్రీయ ప్రక్రియ : నాగేశ్వర్ గాలిపల్లి

కరీంనగర్,జూలై 26(వాయిస్ టుడే):వివిధ కారణాలతో డ్రగ్స్,మద్యం అలవాటుకు బానిసై శారీరక,మానసిక అనారోగ్యాలను గురై,కుటుంబ కలహాలను,ఆర్థిక సమస్యలను కొని తెచ్చుకొంటున్న ఎంతో మంది వ్యసన పరుల జీవితాలలో 'స్పార్క్' (స్పిరిచువల్ సైకాలజికల్ అప్లికేషన్స్ ఇన్ రిహాబిలేషన్ కౌన్సిలింగ్) ప్రక్రియ గుణాత్మక మార్పును తీసుకు వస్తున్నదని,చాలా మందిలో పరివర్తన సంపూర్ణంగా కనిపిస్తుందని,రానున్న రోజులలో ఇది డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజ నిర్మాణానికి దోహద పడుతుందని ఐఆర్సిఏ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ నాగేశ్వర్ గాలిపల్లి తెలిపారు.ప్రకృతి ఎన్విరాన్మెంటల్ సొసైటీ వ్యవస్థాపకులు మూగ జయశ్రీ ఆధ్వర్యంలో కరీంనగర్ లో కేంద్ర ప్రభుత్వ సహాయంతో నిర్వహిస్తున్న 15పడకల డి-అడిక్షన్ రిహాబిలిటేషన్ సెంటర్ లో మొట్ట మొదటి సారిగా 'స్పార్క్' కార్యక్రమం ప్రారంభించినట్లు నాగేశ్వర్ తెలిపారు.ఈ మధ్య కాలంలో తమ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో గంజాయి బారిన పడి పోలీసులకు పట్టుబడి ప్రకృతి రిహబ్ సెంటర్ లో అడ్మిట్ అయి డిశార్జి అయిన ఎంతో మంది యువకులలో ఈ స్పార్క్ ప్రోగ్రాం మంచి ఫలితాన్ని ఇచ్చిందని కరీంనగర్ జిల్లా ఆంటి నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ రఫీ ఖాన్ తెలిపారు. చికిత్స పొందుతున్న క్లయింట్స్ శారీరక రిక్రియేషన్ కోసం గాలిపల్లి నాగేశ్వర్ స్పాన్సర్ చేసిన షటిల్ బ్యాట్స్ మరియు ఇతర క్రీడా సామాగ్రిని ఇన్స్పెక్టర్ రఫీ ఖాన్ ఇన్ మేట్స్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వధార్ సూపరింటెండెంట్ రమాదేవి,నషా ముక్త భారత్ ప్రతినిధి తిరుపతి, ఆఫీస్ ఇంచార్జిలు కల్పన, మారుతి,సిబ్బంది మహేష్, సంతోష్, అనుపమ,కిరణ్మయి విజయ్ రాజశేఖర్ క్లయింట్స్ పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి సాహు మహారాజ్ 152 వ జయంతి ఉత్సవాలు

హుజూరాబాద్ జూలై 26 (వాయిస్ టుడే): చత్రపతి సాహు మహారాజ్ 152 వ జయంతి ఉత్సవం హుజురాబాద్ పట్టణంలోని స్థానిక టి డబ్ల్యూ జేఎఫ్ కార్యాలయంలో బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ చత్రపతి సాహు మహారాజ్ జయంతి ఉత్సవాన్ని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసినారు. ఈనాడు బడుగు బలహీన వర్గాల వారు కొంతవరకు రిజర్వేషన్లు అనుభవిస్తున్నారంటే ఆనాడు చత్రపతి సాహు మహారాజ్ 1902 వ సంవత్సరంలో తీసుకున్నటువంటి సాహసోపేతమైన నిర్ణయం మూలంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అతని ఆశయానికి అనుగుణంగా రాజ్యాంగంలో రిజర్వేషన్ల గురించి పొందుపరచడం జరిగిందని అన్నారు. విద్య, కుల వివక్ష, మహిళా సాధికారత కొరకు ఆనాడు అతను తీసుకున్నటువంటి నిర్ణయమే ఈనాడు బలంగా పనిచేస్తున్నందున చత్రపతి సాహు మహారాజును బడుగు బలహీన వర్గాల బిడ్డలు ప్రతిరోజు అతని సేవలు నెమరు వేసుకోవలసిన బాధ్యత ప్రతి బడుగు బలహీన వర్గాలకు చెందిన పౌరుని పైన ఉంటుందని నొక్కి చెప్పినారు. చత్రపతి సాహు మహారాజ్ తీసుకున్నటువంటి నిర్ణయాన్ని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ఈనాటి కేంద్ర ప్రభుత్వము బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్ , మున్సిపల్ కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ తడికమళ్ళ శేఖర్, బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గం మహిళా ప్రధాన కార్యదర్శి దేవసాని ప్రియదర్శిని, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గజ్వేల్ మధుసూదన్, అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ఆడెపు సురేందర్, కొలిపాక క్రాంతి, మల్లేశం , పోగు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధి ఉందా ఎమ్మెల్యే కేటీఆర్

### బిఆర్ఎస్ నాయకులపై ధ్వజమెత్తిన బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 26 (వాయిస్ టుడే): సిరిసిల్ల పట్టణం లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య నిన్న చేసిన వ్యాఖ్యలకు ఒక పౌరుడిగా సిగ్గుపడుతున్నానని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధూమాల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని పేర్కొంటూ, మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధర్నా చౌక్ లను ఎత్తివేశారని ఎద్దేవా చేశారు. అలాంటిది ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ధర్నా చౌక్ కు వెళ్తున్నారని ప్రశ్నించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ పై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమం లో స్థానిక పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం 27 జూలై 2026



## హెచ్‌పిఎస్‌లో ఘనంగా ఎంయూఎన్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవం

**విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎంయూఎన్ కీలకం**

**నిట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్ర గోపాల్**

హనుమకొండ జిల్లా, జూలై 26 : ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పిఎస్) వరంగల్ లో రెండు రోజులపాటు నిర్వహించిన మోడల్ యునైటెడ్ నేషన్స్ (ఎంయూఎన్) కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా సర్టిఫికెట్ల ప్రదానోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్ మేనేజ్‌మెంట్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్ర గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై ఎంయూఎన్ లో పాల్గొన్న విద్యార్థి ప్రతినిధులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. సరితా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అంతర్జాతీయ అంశాలపై అవగాహన, విమర్శనాత్మక ఆలోచన, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడంలో ఎంయూఎన్ వంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థులు తరగతి గదిలో పొందే విద్యతో పాటు ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా తమ వ్యక్తిత్వ వికాసాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ రామచంద్ర గోపాల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల ప్రతినిధుల పాత్రలను పోషిస్తూ అంతర్జాతీయ సమస్యలపై చర్చించడం ద్వారా విద్యార్థుల్లో విశ్లేషణాత్మక దృక్పథం, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఎంయూఎన్ వంటి వేదికలు విద్యార్థులకు ప్రపంచ సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు అభిప్రాయాలను సమర్థవంతంగా వ్యక్తీకరించే అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో ప్రపంచ స్థాయి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

రెండు రోజుల ఎంయూఎన్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థి ప్రతినిధులందరికీ ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఘనంగా క్యాండిల్ ర్యాలీ

**వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్**

**ర్యాలీలో పాల్గొన్న మాజీ సైనికులకు ఘన సత్కారం**

కాజీపేట, జూలై 26(వాయిస్ టుడే): కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కాజీపేటలో మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కాజీపేట రైల్వే ఇన్‌స్టిట్యూట్ నుంచి కాజీపేట చౌరస్తా వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సైనికులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రువుల దాడులను తిప్పికొట్టి వీరోచితంగా పోరాడి భారతదేశానికి విజయాన్ని అందించిన కార్గిల్ వీర జవాన్లకు ర్యాలీలో పాల్గొన్న వారు ఘనంగా నివాళులర్పించారు. అమర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ క్యాండిళ్లు వెలిగించి వారి సేవలను కొనియాడారు. మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్ మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వం, రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగాలను దేశ ప్రజలు ఎన్నటికీ మరువరాదన్నారు. కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, దేశభక్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

అనంతరం మాజీ సైనికులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సైనికుల కోసం ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అందుకు కాజీపేట చౌరస్తాకు దగ్గరలో స్థలం కేటాయించాలని, తమ విన్నపాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి భవన నిర్మాణం కోసం కృషిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్, చిలకపాటి శివ, రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది వేణుగోపాల్ నేత, శ్రీనివాస్ నేత, మల్లేశం గౌడ్, రఘు, వై. వెంకన్నతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఎం.వి. సమతా రాజు, బాబు గౌడ్, కొండ శివయాదవ్, సుధీర్, రామ్‌కీ గౌడ్, సర్వర్, నూన శ్రీనివాస్, రూమేష్, ఇర్ఫాన్, రణధీర్, మోహన్‌లాల్, వేణు, వెంకన్న, బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో వైద్య ఆరోగ్య శిబిరం



(భద్రాచలం, జూలై 26 ): భద్రాచలం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవాస విద్యాలయంలో విద్యార్థులకు ఆదివారం వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎస్2 టెక్ సర్వైలెన్స్ ఆధ్వర్యంలో దయాకర్ సహకారంతో ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చక్రపాణి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ ఆరోగ్య శిబిరంలో సుమారు 200 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పిల్లలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, చెవి--ముక్కు--గొంతు పరీక్షలు, దంత పరీక్షలు, మానసిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స సూచనలు అందించారు. శిబిరంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనేం కృష్ణ, పాకాల దుర్గాప్రసాద్ . డా. సుధాకర్ వీర్లపాటి, పిల్లల వైద్య నిపుణులు డా. రాజశేఖర్ పిన్నింటి, నవజాత శిశు డ పిల్లల వైద్య నిపుణులు డా. రితేష్ వీర్లపాటి , నేత్ర వైద్య నిపుణులు డా. ప్రణూష వీర్లపాటి ,తమ సేవలను అందించారు. విద్యార్థులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు, ఆరోగ్య సలహాలు అందించారు.

# కాజీపేట జంక్షన్‌ను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలి

**ఆర్ఎంయూ లో రైల్వే ఆధ్వర్యంలోనే ఉద్యోగాలు భర్తీ చేయాలి**

**సీపీఎం సామూహిక దీక్షలో జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి**

**భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్**

**సీపీఎం ఆధ్వర్యంలో కాజీపేటలో సామూహిక దీక్షలు**



కాజీపేట, జూలై 26 (వాయిస్ టుడే): కాజీపేటను సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో ప్రత్యేక రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని, కాజీపేట రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ)ను ఔట్‌సోర్సింగ్‌కు అప్పగించకుండా రైల్వే శాఖ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తూ ఉద్యోగాలను భర్తీ చేయాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కాజీపేట జంక్షన్‌లో సామూహిక దీక్షలు నిర్వహించారు. దీక్షలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ఆరు డివిజన్లు ఉన్నాయని, కాజీపేట సబ్‌డివిజన్ రైల్వేకు ఆదాయాన్ని సమకూరుస్తున్న ముఖ్య ప్రాంతంగా ఉందన్నారు. దేశంలోని నలుమూలల నుంచి రాకపోకలు సాగించే రైళ్లకు కాజీపేట ప్రధాన కూడలిగా ఉందని, ప్రయాణికుల సేవలతో పాటు సరుకు రవాణాకు కూడా ఇది కీలక కేంద్రంగా ఉందని తెలిపారు. కాజీపేటకు రైల్వే డివిజన్ ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు డివిజన్‌గా ప్రకటించకపోవడం విచారకరమన్నారు. కాజీపేటను రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేస్తే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే కాజీపేట రైల్వే డివిజన్ అంశాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

**ఆర్ఎంయూలో స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు**

కాజీపేట రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో తెలంగాణ నిరుద్యోగ యువతకు 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. యాక్ట్ అప్రెంటిస్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు, భూ నిర్వాసితులకు ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ రెండు డిమాండ్లు అమలైతే కాజీపేట ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అవుతారని అన్నారు.

**భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలి..**

రైల్వే జేఏసీ చైర్మన్ కొండ్ర నరసింగరావు దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ కాజీపేట రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కోసం అయోధ్యపురం గ్రామ ప్రజలు తమ విలువైన భూములను రైల్వే పరిశ్రమ కోసం త్యాగం చేశారని తెలిపారు. భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వడం న్యాయసమ్మతమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. కాజీపేటకు రైల్వే డివిజన్ ఏర్పాటు చేయడానికి అనేక అర్హతలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి కాజీపేట రైల్వే డివిజన్, ఆర్ఎంయూలో ఉద్యోగాల భర్తీకి సంబంధించిన రెండు డిమాండ్లను ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఆమోదించాలని కోరారు.

**వివిధ సంఘాల సంఘీభావం**

ఈ సామూహిక దీక్షలకు రైల్వే ఓబీసీ డివిజనల్ సెక్రటరీ సంతోష్‌కుమార్, రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, వీసీకే రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలకర శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూరి మనోహర్, టీడీపీ జిల్లా నాయకులు బైరపాక ప్రభాకర్, బర్ల యాకుబు, బీఆర్ఎస్ నాయకులు రావుల దయాసాగర్, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎం. కృష్ణమూర్తి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బండారి సురేందర్, మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, రైల్వే జేఏసీ నాయకులు మెరుగు రాజయ్య తదితరులు హాజరై పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అదేవిధంగా ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్. దీప, ఎం. రామ, సీఐటీయూ జిల్లా నాయకులు కారు ఉపేందర్, సీపీఎం మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సముద్రాల అనిల్, కురుకు రంజిత్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గబ్బెట రామ్‌కుమార్, తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు ఇల సాగరం ప్రదీప్, మామిళ్ల బిక్షపతి, మామిళ్ల కొమురయ్య, దుపెల్లి రాజేందర్, తేజతో పాటు సీపీఎం నాయకులు రాజు, అడపా తార, దాసరి అనిత, రామంచ సారంగపాణి, యజ్ఞం స్రవంతి, ఉమారాణి, బొంత కొమురెల్లి, రాధిక, సునీత, సమ్మయ్య తదితరులు సామూహిక దీక్షలో పాల్గొన్నారు.



## బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే యార్లగడ్డ

**శ్రీ గాయత్రి అమ్మవారి ఆషాఢ సారే మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే**

బ్రాహ్మణ కళ్యాణ మండపం నిర్మాణానికి అనువైన స్థలం గుర్తించాలని ఎంఆర్ఓకు ఆదేశం

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): నియోజకవర్గంలోని బ్రాహ్మణుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం సొసైటీపేటలో శ్రీ గాయత్రి అమ్మవారి దేవస్థానం కమిటీ, గన్నవరం బ్రాహ్మణ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాఢ మాస కార్యక్రమం, బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని బ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధి కోసం రూ.20.50 లక్షల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. బీమా పథకం ప్రతి కుటుంబానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రూ.600 సభ్యత్వంతో సహజ మరణానికి రూ.50 వేల ఆర్థిక సాయం, ప్రమాద బీమా ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. సభ్యత్వ రుసుము చెల్లించలేని నిరుపేదలకు తానే స్వయంగా ఆ మొత్తం చెల్లిస్తానని హామీ ఇచ్చారు. బ్రాహ్మణ సమాజం కోరిన కళ్యాణ మండపం నిర్మాణానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనువైన స్థలాన్ని పరిశీలించాలని ఎంఆర్ఓను ఆదేశించినట్లు తెలిపారు. త్వరలోనే ఈ అంశంపై చర్యలు ప్రారంభిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా సమాజానికి అండగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని రుణాలు నియోజకవర్గానికి వచ్చేలా కృషి చేస్తానన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సహకారంతో మరింత లబ్ధి చేకూరేలా ప్రయత్నిస్తానని తెలిపారు.

## యువత ఛత్రపతి సాహు మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**అడ్వకేట్ జగన్ మోహన్ అధ్యక్షులు బిఎస్పీ నిర్మల్ జిల్లా**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 26: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో 124వ రిజర్వేషన్స్ డే కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించుకోవడం జరిగింది.సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ.. ఛత్రపతి సాహు మహారాజ్ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా వెనుకబడిన ప్రజల కోసం 1902 జులై 26న 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మహనీయుడు ఛత్రపతి సాహుజి మహారాజ్ అని అన్నారు. బహుజనులకు రిజర్వేషన్లు సాధించేందుకు చేసిన చారిత్రక కృషిని కొనియాడారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం రిజర్వేషన్లు ఎంత అవసరమో వివరించారు.రిజర్వేషన్లు బహుజనుల అభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు తమ వంతు త్యాగాలు చేసి సాహుజీమహారాజ్ ని స్ఫూర్తిని తీసుకోవాలని జగన్ మోహన్ అన్నారు, ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట రాజేశ్వర్,ఉపాధ్యక్షులు లక్ష్మీ యాదవ్,కార్యదర్శి చెరుకు రాజ్యం,సభ్యులు కాటం ప్రభాకర్,చాకటి ఆనంద్,ఖానాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జి జోసెఫ్ గంగారాం,ముదోల్ నియోజకవర్గం ఇంచార్జ్ పవార్ లక్మణ్,నియోజకవర్గం అధ్యక్షులు వాగ్మారే విలాస్,ప్రధాన కార్యదర్శి చాకటి నిఖిల్,దగ్దే కరణ్,దగ్దే అంబదాస్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

**ఇంట్లో స్పృహ తప్పి పడిపోవడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు**

**తొమ్మిదిసార్లు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన డాక్టర్ మమతారెడ్డి**

**మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక వాహనంలో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలింపు**

**పెద్ది కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని, కుడా చైర్మన్ ఇనగాల, కాంగ్రెస్ నాయకులు**





హనుమకొండ జిల్లా, జులై 26(వాయిస్ టుడే): నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరారు. ఆదివారం ఉదయం ఇంట్లో ఆయన స్పృహ తప్పి పడిపోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన హనుమకొండ లోని రోహిణి ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుండి నేరుగా హనుమకొండ లోని రోహిణి ఆసుపత్రికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రోహిణి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న సమయంలో పెద్ది సుదర్శన్‌రెడ్డికి తొమ్మిదిసార్లు సీపీఆర్ నిర్వహించి డాక్టర్ మమతారెడ్డి చికిత్సకు స్పదింస్తున్నారని తెలిపారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతో మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్‌రెడ్డిని వెంటిలేటర్ సౌకర్యం కలిగిన అంబులెన్స్ లో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. పెద్ది సుదర్శన్ రెడ్డిని సికింద్రాబాద్ కు తరలించిన ప్రత్యేక అంబులెన్స్ లోనే మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లు పయనమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మమత రెడ్డిని హరీష్ రావు, కేటీఆర్ లు అభినందించారు.

**పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు**

పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీలు మాలోత్ కవిత, పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, తాటికొండ రాజయ్యతో పాటు రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, కిషన్‌రావు, జోరిక రమేష్ తదితరులు ఆసుపత్రికి చేరుకున్నారు.

**కాంగ్రెస్ నేతల పరామర్శ**

పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఎనకాల వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈవీ శ్రీనివాస్, బట్టి శ్రీనివాస్ తదితరులు పరామర్శించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో పెద్ది సుదర్శన్‌రెడ్డికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**